# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 25, మే 2024 16 పేజీలు


## మీసేవ అర్జీలు గడువులోగా పరిష్కరించాలి



2లో...

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : మీసేవ అర్జీల గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ధరణి, మీసేవ, పెండింగ్ కోర్టు కేసులు, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌తో సమీక్షించారు.



# మత్స్యశాఖిలో అధికారి రూటే సపరేటు

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులను ఎంతో అభివృద్ధి చేయాలని అనేక రాయితీలు ఇస్తూ ప్రోత్సహిస్తుంటే సంభందిత అధికారి మాత్రం ప్రతి అవకాశాన్ని వినయోగించుకుంటూ లక్షలలో వచ్చిన కాడికి దంటుకుంటున్నారు. అంతే కాకుండా మహిళ, పురుషుల సభ్యత్వాల విషయంలో. చెరువులు కుంటలపై హక్కుల విషయంలో, సొసైటిలు ఏర్పాటు విషయంలో, చేపపిల్లల విషయంలో అనేక అక్రమాలకు, అవినీతికి ఎంతగానో పాల్పడినట్లు పలువురు సొసైటిల సభ్యులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మత్స్య సహకార సంఘాల ఏర్పాటులో డబ్బులు అధిక వసూళ్లు
- గంగపుత్రులు, ముదిరాజ్‌ల మధ్య ఘర్షలకు అధికారి ప్రోత్సాహం
- ఇద్దరి మధ్య రాజీ కుదుర్చుతానని లక్షలలో వసూళ్లు
- చెరువులు, కుంటల పై హక్కుల విషయంలో కోర్టులకు వెళ్లాలని సూచనలు
- లక్షలలో నష్టపోతున్నామని సభ్యుల అవేదన
- రికార్డులలో మాత్రం చేపలు, రొయ్యల సీడ్స్ పంపిణీ
- చెరువులలో కనిపించని చేపలు, రొయ్యలు



2లో...

## ఈ నిలువెత్తు మానవత్వం ఎవరి కోసం..?

**ఎదురుకాల్పుల్లో పండుటాకుల్లా రాలిపోతున్న ప్రాణాలు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: ప్రజాసామ్యంలో.. హింసకు... ప్రతి హింసకు తావు లేదు.. ప్రజసామ్యానికి కాపాడానికి ప్రభుత్వ తుపాకులు నీడగా నిలుస్తుండగా నూతన ప్రజాస్వామిక నిర్మాణంలో విప్లవ పార్టీలు ప్రజల పక్షాన పోరాడుతూ ఎదురుకాల్పుల్లో పండుటాకుల్లా వారి ప్రాణాలు రాలిపోతున్నాయి. రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, నారాయణ్ పూర్, బస్తార్ జిల్లాలోని సరిహద్దుల్లోని ఓర్చా పోలీస్ స్టేషన్ పరిధీలోని దండకారణ్యంలో పోలీస్ బలగాలకు, మావోయిస్ట్ నక్సలైట్లకు గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది యూనిఫాం ధరించిన ప్లాటూన్ నెంబర్ 16 కు చెందిన ఇంద్రావతి ఏరియా కమిటి కి చెందిన నక్సలైట్లు డిఆర్‌జీ, బస్తార్ ఫైటర్స్, ఎస్‌సిఎఫ్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో మృతి చెందారు. మరో కొంత మంది తీవ్ర గాయాల పాలై పారిపోయినట్లు పోలీస్ వర్గాలు ధ్రువీకరించాయి.

## కూలీల ప్రాణాలకు భద్రతేది..?

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఉన్న ఊరిలో ఉపాధి కల్పించాలనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో పనులు చేసే కూలీల ప్రాణాల భద్రత లేకుండా పోయింది.



- ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ఏర్పాట్లు కరువు
- సిబ్బంది లేకుండానే పర్యవేక్షించకుండానే పనులు
- అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు
- కనీస వసతులు కల్పించకుండానే పనులు నిర్వహణ
- వెంకట్రావుపేట ఘటనతో కూడా మేల్కొని ఈజీఎస్ యంత్రాంగం

2 లో..

## డంపింగ్‌యార్డా.. ప్రభుత్వ ఆసుపత్రియా

మానకొండూర్, ప్రభాతవార్త : ప్రజలకు వైద్యసేలు అందించవలసిన వైద్య సిబ్బంది నిర్లక్ష్య కారణంగా ఆసుపత్రి ప్రాంగణమంతా పారిశుద్ధ్యంతో డంపింగ్‌యార్డా.. ప్రభుత్వ ఆసుపత్రియా అని వైద్య సిబ్బందిని ప్రశ్నించి, వైద్య సిబ్బంది పనితీరుపై జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**వైద్యసిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్**




2 లో..

# మత్స్యశాఖలో అధికారి రూటే సఫరేటు

మొదటి పేజి తరువాయి..

చేపలు, రొయ్యల సీడ్స్ (పిల్లలు) తెప్పించడం, చేరువులలో పోయడంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, సబ్సిడిపై తెచ్చే పరికరాలు మొదలుకోని, ఇంక అనేక విషయాలలో మత్స్య శాఖలో సదరు అధికారి తన రూటే సఫరేటుగా, వ్యవహరించడం దీంతో తన వ్యవహారానికి అద్దు అదుపులేక పోవడంతో అనేకంగా డబ్బు దంటుకుంటున్నాడని పలువురు సంఘ సభ్యులు అరోపిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాల్టిలతో పాటు 20 మండలాలు ఉన్నాయి.కాగ జగిత్యాల జిల్లాలో సుమారు 230 వరకు మత్స్య సహకార సంఘాలు ఉంటాయి. కాగా సంఘం సొసైటిలలో సభ్యులుగా చేరాలను కున్న వారు గంగపుత్రులు (గుండ్ల) బెస్త, తెనుగువాల్లు (ముదిరాజ్)లు కుల స్తులయి ఉండాలి. ఒక్కక్క సంఘంలో 11 మంది నుండి మొదలు కోని ఎంత మంది వరకైన మత్స్యకారులు సభ్యులుగా ఉండవచ్చు. కాగా జగిత్యాల సహకార సంఘంలో అనేక మంది సభ్యులు ఉన్నారు. కొత్తగా సొసైటి ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబందనల ప్రకారం ఫీజు చెలించి సొసైటి లో సభ్యులుగా ఏర్పాటు చేసుకుంటారు, అలాగే సొసైటిలో నూతన సభ్యుని చేర్పించాలంటే సహకార బ్యాంక్‌లో 55 రూపాయల చాలన్ తీసి మత్స్యశాఖ కార్యలయంలో అందజేసి సొసైటి తీర్మాణం మేరకు తన పేరు సొసైటిలో నమోదు అవుతది. కాని దానికి విరుద్దంగా సంభందిత అధికారి సొసైటి ఏర్పాటు చేయాలంటే 20 వేల నుండి 50 వేల వరకు డిమాండ్ చేసి అడబ్బులు ఇస్తేనే సొసైటిని రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని, అంతే కాకుండా మహిళ సొసైటిల ఏర్పాటులో కూడ అవినీతి జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. కాగా జిల్లాలో ధర్మపురి మండం వేల్గోండా, మంగెళ, పెంబట్ల, కోనాపూర్,పోరండ్ల, భీమారం, కమలాపూర్, బండలింగాపూర్, రాయపట్నం, ధర్మపురి, తదితర ఇలా అనేక, మండల, గ్రామాలలో నూతన సభ్యలను తీసుకోవడం పురుషులను, మహిళలను సభ్యత్యాలకోసం, అలాగే చేరువులు కుంటలలో గంగపుత్రులు, ముదిరాజ్‌లు చేరువుల, కుంటలలో వారికి హక్కులు కల్పిస్తామంటు ఒకరి వద్ద , ఒకరకం, ఇంకోకరి వద్ద ఇంకోరకం చేప్పకుంటు చేరువులలో హక్కువలు కల్పిస్తామని చేప్పడంతో లక్షలలో సదరు అధికారికి అందజేసినట్లు సంఘ సభ్యులు అరోపిస్తున్నారు. మల్లి వీరినే కోర్టుకు వేల్లి హక్కులు పోందాలని అదరు అధికారి తేలుపున్నాడని సంఘ సభ్యులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా అ అధికారి కి ఇచ్చే డబ్బులు తన తమ్ముడు, మరదలు పేరు మీద పంపించమని తేలుపగా సొపైటి సభ్యులు వాళ్ల పేరుమిద డబ్బులు పంపిచినట్లు సంఘ సభ్యులు జగిత్యాలలో ఉన్నత అధికారులు పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. రెండు కులాల మద్యన గొడవలు సృష్టించి ఎవరు ఎక్కువగా డబ్బులు అందజేస్తే వారికే సపోర్టుగా మట్లాడడం చేరువులు, కుంటల సమస్యలపై కోర్టులో కేసు పైల్ వేయడం దీంతో ముదిరాజ్‌లు, గంగపుత్రిలు మద్య ఘర్షణ వాతవరణం నెలకోని పరస్పర దాడులు చేసుకోనే స్థాయికి వచ్చిందని వారు పేర్కొంటున్నారు. సంభందిత అధికారిపై జిల్లా ఉన్నత అధికారులకు అనేక మార్లు సంఘ సభ్యలము ఫిర్యాదులు చేశామని సంభందిత అధికారిపై విచారణకు కలెక్టర్ అదేశించగా ఇప్పటికి అవిఛారణ ఎంతవరకు వచ్చిందో తేలియదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి చేరువులలో చేపపిల్లల వేయడంలో పూర్తిగా అక్రమాలు జరుగడం, ఇలా చేప్పుకుంటు పోతే అనేక విషయాలలో అవినీతి, అక్రమాలు జరిగాయని పూర్తి స్థాయిలో విచారణ చేస్తు అనేక విషయాలు భయటకు వస్తాయని సంఘ సభ్యులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా మత్స్య సంఘాలలో సభ్యులు అనేక మంది నిరక్షరాసులు కావడం ప్రభుత్వ పథకాలు, సబ్సిడిలపై పూర్తి అవగాహణ తెలువకపోడం వారి అమయకత్వన్ని అసరగాచేసుకోని డబ్బులు దండు కోవడం, ముదిరాజ్, గంగపుత్రుల మద్య చేరువుల, కుంటల హక్కుల పై గోడవలు సృష్టించడం, మహిళల, పురుషుల సభ్యత్వాల విషయంలో వేళలో డబ్బులు దండుకోవడం సభందిత అధికారికి అలావాటేనని, అ అధికారి రూటే సఫరేటని సొసైటి సభ్యులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంభందిత ఉన్నత అధికారులు మత్స్య శాఖ లో జరుగుతున్న వ్యవహారం పై పత్యేక దృష్టి పెట్టి గంగపుత్రులు (గుండ్ల) బెస్త, తెనుగువాల్లు (ముదిరాజ్)లు అర్థికంగా నష్ట పోకుండా చూడాలని, చేరువులు, కుంటలపై ఉన్న హక్కులను సమస్యలను పరిష్కరించి అదుకోవాలని మత్స్యకార్మిక సంఘ సొసైటీల సభ్యులు కోరుతున్నారు.

# కూలీల ప్రాణాలకు భద్రతేది..?

మొదటి పేజి తరువాయి..



సిబ్బంది లేకుండానే, అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధి హామీ పనుల్లో తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అందులో బాగంగానే రెండు రోజుల క్రితం వెంట్రావుపేటలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో ప్రమాదవశాత్తు మట్టి బెడ్డలు పడి మహిళ కూలీ మృతి చెందగా, మరో ఆరుగురికి తీవ్ర గాయాలు అయిన ఘటన తెలిసిందే. అయినప్పటికి ఈజీఎస్ యంత్రాంగం మాత్రం ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కనీస ఏర్పాట్లతో పాటు కూలీలకు ఎలాంటి హానీ జరుగుకుండా చర్యలు తీసుకోవడంతో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. పని జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు సేదతీరేందుకు టెంట్లు, ప్రాథమిక చికిత్స కోసం మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉండడం లేదు. అందులో భాగంగా వెంకట్రావుపేట గ్రామంలో ఎండ తీవ్రతకు అలసిపోయిన కూలీలంతా సేదతీరేందుకు కుంటలో మట్టి తీసిన ప్రాంతంలో నీడకు ఉండేందుకు వెళ్లగా, ప్రమాదవశాత్తు మట్టి కూలడంతో ప్రమాదం చోటు చేసుకుంది. అధికారులు ఆ ప్రదేశంలో కూలీల కోసం టెంట్లు ఏర్పాటు చేసి ఉంటే, ఒకరి ప్రాణాం నిలిచి ఉండేది. పూర్తిగా అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం పోవడంతో పాటు ఆరుగురు ఆస్పత్రుల పాలయ్యారు. కోనరావుపేట మండలం 28 గ్రామ పంచాయతీలుండగా, అందులో ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు నిత్యం జరుగుతున్నాయి.



ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచుందుకు ఆసక్తి చూపుతున్న అధికారులు, కూలీల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పనులు జరిపించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు లేకపోవడంతో అనుభవం లేని కూలీలతో పనులు నిర్వహిస్తున్నారు. అలాంటి సమయాల్లో కూలీలకు ప్రమాదం చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సిబ్బంది లేని గ్రామాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నియమాలకు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపాధి పనులు జరిగే చోట కనీస ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికి, వాటిని తుంగలో తొక్కుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి, కూలీల ప్రాణాలకు భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# డంపింగ్‌యార్డా.. ప్రభుత్వ ఆసుపత్రియా

మొదటి పేజి తరువాయి..

శుక్రవారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ తనిఖీ చేపట్టిన సమయంలో మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది కొందరు ఆందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి ప్రాంగణమంతా చెత్తాచెదారంతో ఇలా ఉంటే ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరిన్ని రోగాలు వస్తాయని వైద్య సిబ్బంది పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ ఎక్కడ అని అడిగారు. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ తనకు రిపోర్ట్ చేయాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరోసారి తనిఖీ చేపడతానని అప్పటికి కూడా వైద్యసిబ్బంది పనితీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవని వైద్యసిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజునాయక్, స్టాఫ్ నర్స్ సహనబేగం, ఇంద్ర, ఫార్మా సిస్టర్, ఎల్‌టి ఉన్నారు.




# ఈ నిలువెత్తు మానవత్వం ఎవరి కోసం..?

మొదటి పేజి తరువాయి..



మృతి చెందిన 8గురి నక్సలైట్ల మృతదేహాల వల్ల ఆధునాతన ఆయుధాలు, మందు గుండి సామాగ్రి, పార్టీ సాహిత్యం లభించినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. మృతి చెందిన మావోయిస్ట్ మృతదేహాలను గుర్తించడంలో పోలీసులకు కత్తిమీద సాములా మారింది. మృతి చెందిన మావోయిస్ట్ నక్సలైట్ల మృతదేహాలను శుక్రవారం మధ్యాహ్నం ఇంద్రావతి నది ప్రవాహాన్ని దాటుతూ మావోయిస్టుల మృతదేహాలను నది ఇవతలి ఒడ్డుకు చేర్చారు. మండుతున్న ఎండల్లో ఎదురుకాల్పుల్లో పిట్టల్లాగా ప్రాణాలు వదిలిన మావోయిస్టుల మృతదేహాలను పోలీస్ భద్రతా బలగాలు భుజాల పై పెట్టుకోని వారి ప్రాణాలను సైతం లెక్కచేయుండా వాగు దాటిన దృశ్యాలు ఆ ప్రాంత గిరిజన వాసులను కంటతడి పెట్టించింది. పోలీస్ బలగాలు ఈ మృతదేహాలను వాగు దాటింటించిన వైనం ఏ వర్గం ప్రజల కోసం అంటూ గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. ఇంత వరకు పోలీస్ ఉన్నతాధికారులు అధికారికంగా మృతిచెందిన మావోయిస్టుల వివరాలు వెల్లడించాల్సి ఉంది. ప్రజాస్వామ్య దేశంలో హింస కు తావు లేనప్పుడు పాలక ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను శాంతి భద్రతల సమస్యగా పరిగణించకుండా సామాజిక సమస్యగా ధ్రువీకరించుకోని ప్రజాస్వామ్యం వైపు అడుగులు వేస్తే విప్లవ పార్టీల పుట్టుక వారి మనుగడ ఉండదని మేధావి వర్గాలు బహాటంగా విమర్శిస్తున్నారు. పాలక ప్రభుత్వాల స్వార్థపూరిత రాజకీయ రాజ్యాధికార ధోరణుల వల్లనే విప్లవ పార్టీలు పుట్టుకోస్తున్నాయని వారు అంటున్నారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 5,6 మాసాలు గా హింస, ప్రతి హింసలతో కూడిన ఎదురుకాల్పుల వల్ల అటు మావోయిస్టులు మృతి చెందడం, ఇటు పొట్ట కూటి కోసం పోలీస్ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగ బలగాలు మృతి చెందడం పలు రాజకీయ పార్టీల నాయకులు ఇన్‌ఫార్మర్లుగా ముద్రపడి మావోయిస్టుల చేతిలో మృతి చెందడం ఎవరి కోసం అంటూ ఈ ప్రాంత గిరిజన వాసులు ప్రశ్నిస్తున్నారు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఒక పక్కన మావోయిస్ట్ నక్సల్స్‌తో శాంతి చర్చలు జరుపుతామంటూ ప్రకటనలు చేయడం, మరో పక్కన ఖగార్ ఆపరేషన్ పేరుతో సోదాలు జరుగుతాయని ఆనడం వల్ల అనువనువున శాంతి చర్చలకు విఘాతం కలుగుతుంది. ప్రభుత్వ ద్వందా వైఖరి వల్ల ప్రభుత్వానికి, మావోయిస్ట్ నేతల మధ్యన ప్రజా సంఘాల నేతలు మధ్యవర్తిత్వం వహించడానికి ముందుకు రావడం లేదు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసినా వారం రోజుల మాత్రమే ఇటు తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఉన్న చత్తీస్‌ఘడ్ దండాకారణ్యంలో తుపాకుల తూటాలు పేలలేదు. ఆ రాష్ట్రంలో ఎన్నికలు ముగియగానే యాధావిధిగా ఖగార్ ఆపరేషన్ కొనసాగించడం పట్ల పలు వర్గాల ప్రజలను, మేధావి వర్గాలను ఈ సంఘటనలు ఆలోచింపజేస్తున్నాయి. ఇప్పటికి జరిగిన 31 ఎన్‌కౌంటర్ల సంఘటనలలో 144 మంది మావోయిస్ట్‌లు మృతి చెందడం, పదుల సంఖ్యల్లో పోలీసులు, ఇన్‌ఫార్మర్లు మృతి చెందడం అన్ని వర్గాల ప్రజలను ఆలోచింపజేస్తుంది. ఇప్పటికైనా చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం ఒక నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోని చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం కాల్పుల విరామణను ప్రకటించి మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన సంఘటన స్థలంలో 3 జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులు నారాయణ్ పూర్ ఎస్పి ప్రభాత్ కుమార్, దంతేవాడ ఎస్పి గౌరవ్ రాయ్, బస్తార్ జిల్లా ఎస్పి శలత్ కుమార్ సింహా పోలీస్ బలగాలతో సమన్వయం చేస్తున్నారు.

# మీసేవ ఆర్జీలు గడువులోగా పరిష్కరించాలి

మొదటి పేజి తరువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్లు పరిశీలించి తమ పరిధిలో వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్ పరిధిలో లేని వాటిని ఆర్డీవోలు, కలెక్టర్‌కు పార్వర్డ్ చేయాలని సూచించారు. అర్డీవోలు, తహసీల్దార్ తమ పరిధిలోని కేసులను పరిష్కరించాలని అదేశించారు. అయా మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు.లారీల కొరత ఇతర ఇబ్బందులు ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకురావలని పేర్కొన్నారు. రైస్ మిల్లుల్లో ధాన్యం అన్‌లోడింగ్ త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వివరించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎఓ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సమకూర్చుకోవాలి

– గ్రామ భారతి జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి నాగేశ్వర్

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాల ఎఫ్‌పిఒ సన్నకారు చిన్న కారు రైతులు వానాకాలంలో వేసే పంటలకు నాణ్యమైన విత్తనాలను ముందస్తుగానే సమకూర్చుకోవాలని అందుకోసం దానికి కావాల్సినటువంటి ఏర్పాట్లను రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌టిఒ) చేస్తుందనిగ్రామ భారతి జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి నాగేశ్వర్‌రావు తెలిపారు. ప్రతి గ్రామంలోని వారికి కావల్సినటువంటి విత్తనాల రకాలను ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో తెలియజేస్తే రైతులకు అందుబాటులో ఉంచవచ్చని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తిరుమలాపూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఒ) ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ నిర్వహించిన రైతుల సమావేశంలో ముఖ్య అథితిగా పాల్గొన్నారు. రామడుగు తిరుమలాపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌లో సభ్యత్వాన్ని ప్రతి గ్రామంలో పెంచాలని తద్వారా రైతే వ్యవసాయ పారిశ్రామిక వేత్త అవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో తిరుమలాపూర్ ఎస్‌పిఓ నామినేటెడ్ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, కిషన్‌చంద్ర, శ్రీనివాస్, గంగాధర్, మహేందర్, అనిల్‌కుమార్, రాజ మల్లయ్య, సిఎస్‌ఏ ప్రతినిధులు సత్యపాల్, రమేష్, సీఈఓ రాజు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధి వనిత తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎన్ఓను వెంటనే సస్పెండ్ చేయాలి

చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త

చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులను, ఇతర సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించి వారి విధులకు ఆటంకం కలిగిస్తున్న ఎఫ్ఎన్ఓ సావిత్రిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సావిత్రిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ సిహెచ్‌సి ముందు ధర్నా నిర్వహించారు. వెంటనే స్పందించిన ఆర్ఎంఓ రాజగోపాల్ ధర్నా స్థలానికి చేరుకుని సావిత్రిని ఆలేరు ఆస్పత్రికి డిప్యూటేషన్‌పై బదిలీ చేసినట్లు ఆర్డర్ కాపీని చూపించడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు పిల్లి శంకర్, కార్మికులు ధనమ్మ, భారతమ్మ, కవిత, నాగమణి, రజిని, మహేశ్వరీ, మమత, సత్తమ్మ, నాగమణి, స్వప్న, శంకరమ్మ, శైలజ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వారంలో పూర్తి చేయాలి

: పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ అనితా రామచంద్రన్

చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళు కేంద్రాల్లో ఉన్న ధాన్యంను వేగవంతంగా కాంటాలు చేస్తూ కొనుగోళ్లను పూర్తి చేసి కేంద్రాలను మూసివేయాలని రాష్ట్ర పంచాతయతీరాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. జిల్లా కలెక్టర్ హన్మత్ కె.జెండగ్‌తో కలిసి మండలంలోని డి.నిగారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. మూడు రోజుల్లో ఉన్న ధాన్యంను కొనుగోలు చేసి మూసివేయాలన్నారు. అలాగే జిల్లాలో అధికారులు క్షేర స్థాయి పర్యవేక్షణతో ధాన్యం తూకాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఒక వారంలోగా కొనుగోళ్లు పూర్తి కావాలన్నారు. అనంతరం నర్సరీని సందర్శించారు. మొక్కల పెరుగుదలను పరిశీలించారు. వర్షాకాంలో నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన త్రాగునీటి పనులు, టాయిలెట్స్ పనులను పరిశీలించారు. జూన్ 2వ తేదీ వరకు పెయింటింగ్‌తో సహా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చిన్నకొండూరులో చౌటుప్పల్ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో నడుస్తున్న మహిళా కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టు పనులను పరిశీలించారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యే సమయానికి డ్రెస్సులు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎంఎ.కృష్ణన్, సివిల్‌సప్లై డిఎం గోపికృష్ణ, డిసిఎస్ఓ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఇంచార్జ్ జిల్లా సహకార అదికారి ప్రవీణ్‌కుమార్, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్, డిటిసిఎస్ బాలమణి, పంచాయతీ కార్యదర్శి మోహన్ తదితరులున్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని చాకుంట గ్రామంలో జరుగుతున్న వెంకటేశ్వరస్వామి జాతర మహోత్సవాల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్వామి వారిని చొప్పదండి శాసన సభ సభ్యులు మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను మలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఆస్తుల వెరిఫికేషన్

తిమ్మాపూర్ ప్రభాతవార్త.

మండల కేంద్రం తిమ్మాపూర్ పంచాయతీలోని గ్రామ పంచాయతీ ఆస్తులను డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ క్రమంలో పల్లె ప్రకృతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనం,క్రీడా ప్రాంగాణాలు, నర్సరీ, వైకుంఠధామం, సెరిగ్రేషన్ షెడ్‌ను పరిశిలించారు. వివరాలు నమోదు చేసుకున్నారు.ఆయన వెంట యంపీడిఓ విజయ్‌కుమార్, ఎపీఓ కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి కె.మహేందర్‌రావు తదితరులు ఉన్నారు.

## పమాదం అంచుల్లో కరెంట్ తీగలు

– విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం

– ప్రమాదకరంగా ఉన్న తీగలు తొలగించాలని ప్రజలు ఎదురుచూపు

తుంగతుర్తి, మే 24 ప్రభాతవార్త:

చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందనంగా విదు యుత్ శాఖ అధికారులకు అచ్చుగుద్దినట్లు వర్తిస్తుంది. ఎందుకంటే ఆ ఊర్లో పొలాల మధ్యలో కింది నుంచి 11కేవీ అండర్ డబుల్ లైన్ ఎల్‌టి వైర్లు వెళ్లుతూ చూసుకోకపోతే పెను ప్రమాదం తప్పేదేలా. వివరాల్లోకి వెళ్లితే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన రైతు తన పొలంలో ఎల్‌టి వైర్లు చాలా కింది నుంచి వెళ్లుతుండటంతో రైతు గుండగాని కొమరెల్లి కరెంట్ అధికారులకు లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని వాపోయారు. ఆకస్మాత్తుగా తెలియకుండా చేతులు గాని,ట్రాక్టర్ సైలెన్సర్ గాని, మిషన్ గాని తగిలితే తప్ప స్పందించరా అని రైతు సంబంధిత అధికారులను ప్రజా ప్రజా ప్రతిభకు వేదికగా అడిగాడు. ప్రజా ప్రతిభకు తెలిపిన వివరాల ప్రకారం లైన్‌మెన్‌కు పలుమార్లు చెబితే ఏదో ఒక సాకుతో తప్పించుకుంటున్నాడని పొలందున్నుతున్న సమయంలో ఎక్కడ కరెంట్ తీగలు తాకుతాయో అని భయంభయంగా ఉందని రైతు చెప్పారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదం జరిగిన తరువాత చర్యలు తీసుకుకే కంటే ప్రమాదం జరగక ముందు చర్యలు తీసుకుంటే బాగుంటుందని రైతు తన గోడును వ్యక్తం చేశాడు.

## నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి

మంథని - ప్రభాతవార్త



మంథని ఎక్సైజ్ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా విదులు నిర్వహిస్తున్న జంగ సతీష్ (38) గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఉదయం విదులు నిర్వహించుకుని ఇంటికి చేరుకున్న కానిస్టేబుల్ ఒక్కసారిగి గుండెనొప్పితో కుప్ప కూలిపోయాడు. అసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడు. సతీష్‌కు బార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సతీష్ మృతిపట్ల ఎక్సైజ్ సిఐ, ఎస్సైలతో పాటు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## అప్పుల బాధతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన చల్ల నర్సయ్య అనే వ్యక్తి అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. చల్ల నరసయ్య అనే వ్యక్తికి ముగ్గురు ఆడపిల్లలు, కొడుకు ఉన్నారు. తనకున్న ముగ్గురు ఆడ పిల్లల పెళ్లిళ్లకు సుమారు 8లక్షల రూపాయల అప్పులు చేశాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలనే బెంగతో మనస్తాపం చెంది శుక్రవారం తెల్లవారుజామున తన ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్ గల వైపుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయాడు. మృతుని భార్య చల్ల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు మేకల పిల్లలను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించిన గుర్తు తెలియని దుండగులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం దేశాయ్‌పల్లెలో గుర్తు తెలియని దుండగులు రెండు మేకల పిల్లలను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నం చేశారని మేకల కాపరి బత్తుల ఆంజనేయులు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి సుమారు 12గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తమకు సంబంధించిన మేకల దొడ్లోకి ప్రవేశించచి రెండింటిని ఎత్తుకెళ్లడానికి ప్రయత్నం చేయగా, మేకలు అరవడంతో తాము నిద్ర లేచి దొంగ దొంగ అని అరవడంతో దుండగులు ఒక మేకను విడిచి, ఒక మేకను పట్టుకొని వెళ్లారని తెలిపాడు. మేకల దొడ్డిలో ఉన్న మేకలను ఎత్తుకెళ్లిన దొంగలను పోలీసులు గుర్తించి చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

## బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జీగా ఆరెపల్లి వినోద్

**రామడుగు ప్రభాతవార్త:** బిఎస్పీ చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీగా మండలంలోని వెదిర గ్రామానికి చెందిన ఆరెపల్లి వినోద్ కుమార్‌ను బిఎస్పీ కరీంనగర్ జిల్లా అద్యక్షులు దొడ్డెశ్రీనివాస్ నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆరెపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ బిఎస్పీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.



**Name Change**
**I. Subhashini Vanga. H.No. 16-1** Shanthi Nagar, Choppadandi Dist, Karimnagar - 505415 (TS) I have changed my name as **Dande Lavanya.**




## పీఈటీకి సన్మానం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

నాగపూర్‌లో జరిగిన ఎన్‌సీసీ శిక్షణ పూర్తి చేసుకొని ఎన్వో థర్డ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్‌లో పీఈటీ సంగ మహేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు ఎన్‌సీసీ శిక్షణతో పాటూ క్రమశిక్షణ,దేశభక్తి, అత్యవసరమైన సమయాల్లో దేశానికి సేవ చేయడం మొదలగు మంచి లక్షణాలు పిల్లలకు అలవడుతాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కలకుంట్ల రాధకృష్ణ, డైరెక్టర్ రాజు, శంకర్, వినోద, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నెక్కొండ, మే 24, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని వనప్రేమికుడు సమ్మయ్య అన్నారు. శుక్రవారం నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తాటిపర్తి నాగేంద్రమ్మ జన్మదినం సందర్భంగా నెక్కొండ శ్రీనగర్ కాలనీలో తన కూతురు నాగమణి ఇంటి ఆవరణంలో నాగేంద్రమ్మ మారేడు దళం మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవ వైవిధ్య అవార్డు గ్రహీత ప్రముఖ వనప్రేమికుడు నాగేంద్రమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తాటిపర్తి హనుమాన్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, అనసూయ, నాగవైష్ణవి, నాగప్రణవి, రెంటాల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

నెక్కొండ, మే 24, ప్రభాతవార్త

తీన్మార్ మల్లన్నను శాసనమండలికి పంపించాలంటూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్‌లు ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నెక్కొండ మండల కేంద్రంలో పట్టభద్ర ఓటర్లను మల్లన్నకి సీరియల్ నెంబర్ 2లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయముఖి కళాశాల అసోసియేట్ ప్రొఫేసర్ మామిడాల జవహార్‌కి డాక్టరేట్

చెన్నారావుపేట, మే 24, ప్రభాతవార్త



స్థానిక పట్టణంలోని జయముఖి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ నుండి మెడికల్ విభాగంలో అసోసియేట్ ప్రొఫేసర్‌గా పనిచేస్తున్న జవహార్ మామిడాల జేఎన్‌టీయు నుండి పీహెచ్‌డి పట్టా పొందారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.వి.జానకి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెకానికల్ అసోసియేట్ ప్రొఫేసర్ ఎం.జవహార్ తన పీహెచ్‌డి థీసిస్ విద్యుద్వాహక ద్రవంలో కలిపిన నానో పౌడర్‌లను ఉపయోగించి ఎలక్ట్రికల్ డిశ్చార్జ్ మెషినింగ్ ప్రాసెస్‌పై ప్రయోగాత్మక అధ్యాయాలు అనే పేరుతో పీహెచ్‌డి థీసిస్ ప్రొఫేసర్ సీహెచ్ శ్రీధర్‌రెడ్డి, ప్రొఫేసర్ అండ్ ప్రిన్సిపాల్ మంథని, ప్రొఫేసర్ సీహెచ్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కరీంనగర్ వారి మార్గదర్శకత్వంతో పీహెచ్‌డీ పూర్తి చేసారని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## కర్రి నాగేశ్వరరావుని పరామర్శించిన జడ్పీటీసీ దంపతులు

సారపాక ప్రభాతవార్త:

శుక్రవారం సారపాక శ్రీరాంపురం కాలనీ ఏరియాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రి నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి, వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామ కొండరెడ్డిలు దంపతులు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ బీఆర్‌టీయు అధ్యక్షులు, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, సారపాక టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతుడు రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతనివ్వాలి

చెన్నారావుపేట, మే 24, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ బిట్స్ పిలాని యూనివర్సిటీలో తన ఉన్నత విద్యను పూర్తి చేసుకొని విద్యార్థి నాయకుడిగా, విదేశాల్లో ఎంతో గొప్ప ఉద్యోగాలను కాదనుకొని ప్రజా సేవ లక్ష్యంగా ముందుకు వచ్చిన ఎనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని వారు పట్టభద్రులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి బాల్నె వెంకన్న, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, జున్నుతుల మహేందర్‌రెడ్డి, హంస విజయరామరాజు, అనుముల కుమారస్వామి, పాపయ్యపేట బీఆర్ఎస్ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, మొర్రి కట్టయ్య, వీరస్వామి, కంచ కుమారస్వామి, కన్నం సత్యం, చిట్టె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలతోనే పీడిత ప్రజల విముక్తి

### -ఆల్‌ఇండియా ఓబీసీ ఛైర్మన్ సాయిని నరేందర్

ప్రభాతవార్త- బాలసముద్రం:



పీడిత ప్రజల విముక్తి కోసం అమరుల త్యాగాలు గొప్పవని అమరుల త్యాగాల స్ఫూర్తితో పీడిత ప్రజల విముక్తి కోసం ప్రజా పోరాటాల ద్వారానే సమసమాజం స్థాపించగలమని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామ్మూర్తి అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన కామ్రేడ్ పటేల్ సుధాకర్‌రెడ్డి 15వ వర్ధంతిలో పాల్గొని నివాళ్లు అర్పించి మాట్లాడుతూ దేశంలో అత్యధిక వర్గ పాలకులు చేస్తున్న దోపిడి పాలనకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు జరిగి వేల మంది అమరులయ్యారని వారిలో పటేల్ సుధాకర్‌రెడ్డి త్యాగం చాలా గొప్పదని అన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ విద్యలో బంగారు పతకం సాధించిన సుధాకర్‌రెడ్డి దోపిడి పాలనకు వ్యతిరేకంగా 1981లో రాడికల్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థులకు చైతన్యం చేశాడని అన్నారు. 1983లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో చేరి దండకారణ్యం, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో పేదల విముక్తి కోసం పోరాటం చేసి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగాడని అందరు ఉద్యమకారులు చంపినట్లే కామ్రేడ్ సుదాకర్‌ను 24 మే 2009న రాజ్యం బలితీసుకున్నదని సుధాకర్ ఆశయాల కొనసాగింపులో భాగంగా ప్రజలను చైతన్య పరిచి దోపిడి పాలనను అంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్, గార్రె, సింగారపు అరుణ, సద్గుణ, బీరం రాము, వల్లాల జగన్‌గౌడ్, సూరం నిరంజన్, కేడల ప్రసాద్, ఎల్ల అర్జున్, దడబోయిన రాజు, కోటేశ్వర్‌రావు, న్యాయవాదులు జేజే స్వామి, కూనూరు రంజిత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

పర్వతగిరి, మే 24, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. మహబూబ్‌పాషా తల్లి బిపాషా ఉదయం అనారోగ్యంతో మృతిచెందగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు ప్రార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగార్జున, కొంకపాక ఉపసర్పంచ్ రంగు రంజిత్‌గౌడ్, దేవస్థానం ఛైర్మన్ రాజు, బెల్లం కుమారస్వామి, దేవేందర్, బొక్కల బాబు, గ్రామ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంభీర్‌పూర్‌లో బడిబాట

కథలాపూర్, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠ కోసం, పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెరగాలని గంభీర్‌పూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన అందిస్తున్నట్లు వివరించారు. అలాగే ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్, రెండు జతల యూనిఫామ్స్, మధ్యాహ్న భోజన పథకం, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మౌళిక సదుపాయాలు, సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయికృష్ణ, ప్రాథమిక పాఠశాల బీసీ ప్రధానోపాధ్యాయులు అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు రమేష్, రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, వసంత, మణెమ్మ, వి.ఓ అధ్యక్షురాలు గోసికొండ కళ్యాణి, ఎస్ఎంసీ ఛైర్మన ఎడ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## 100వ రోజుకు చేరిన ఉచిత అన్న ప్రసాద కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం 100వ రోజుకు చేరుకుంది. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఉచిత అన్న ప్రసాద పంపిణీ లయన్ ఎలిమిల్ల ఉషాకిరణ్-రజిని పెళ్లిరోజు సందర్భంగా, కీర్తిశేషులు వనపర్తి రాజయ్య వర్ధంతి సందర్భంగా కుమారులు వనపర్తి లింగయ్య, ఆంజనేయులు, చంద్రమోహన్‌ల ఆర్థిక సహకారం అందించారు. సుమారు 140మందికి ఉచితంగా అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని కృష్ణప్రసాద్, రీజినల్ చైర్మెన్ శివశ్రీనివాస్, జోన్ చైర్మెన్ అల్లాడి శోభ, సభ్యులు ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, పోతని ప్రవీణ్, మంచాల జగన్, సురేష్‌బాబు, ధనుంజయ్, జీవన్‌రెడ్డి, నారాయణ, రామ్‌నారాయణ, గుణాకర్‌రెడ్డి, నాగభూషణం, వెంకటరాములు, విదా ్యసాగర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్ పరీక్ష

### 91శాతం విద్యార్థుల హాజరు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలో పలు సెంటర్లలో జరిగిన పాలిసెట్ పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. పట్టణంలోని 4సెంటర్లు మాస్టో జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్పీహెచ్ఎస్ బాలికల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్ష నిర్వహించగా, ఈ పరీక్షల్లో 1213 మందికి గానూ 1110మంది విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాసారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు 91శాతం హాజరు కాగా, పరీక్షా సెంటర్లను ఉన్నతాధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు.

# పేరుకే చలివేంద్రాలు-తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా కరువు

## ఎక్కడ చూసినా ఖాళీ కుండలే దర్శనం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ సర్పంచుల పదవి కాలం అనంతరం గ్రామ కార్యదర్శులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామ బస్టాండ్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి సౌకార్యార్థం అట్టహాసంగా ఏర్పాటు చేయడం జరిగింది.అధికారులు చలి వేంద్రాలను ఏర్పాటు చేయడంలో చూపిన శ్రద్ధ వాటిని సరిగా నిర్వహించడంలో చూపించడం లేదు.ఇదేమి విడ్డూరమో కానీ ప్రతి గ్రామ




బస్టాండ్‌లో ఎక్కడ చూసిన చలివేంద్రాలలో ఖాళీ కుండలే దర్శనమిస్తున్నాయి.కొన్ని చలివేంద్రాలలో కుండలు పగిలిపోవడం జరిగింది. ఈ విషయంపై ఎంపిడివో, ఎంపివోకు తెలియజేయగా సానుకూలంగా స్పందించి ప్రతి గ్రామ చలి వేంద్రాలలో మంచినీరు ఏర్పాట్లు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఇకనైనా పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని గ్రామ కార్యదర్శులు తక్షణమే స్పందించి చలి వేంద్రాలలో మంచినీటిని అందుబాటులో ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జగిత్యాల వార్త

## ఉపాధి పనుల జాతర

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



ఉపాధి హామీ పథకం పనులకు కూలీల జాతర కొనసాగుతుంది కొడిమ్యాల మండలం వ్యాప్తంగా 9900 యాక్టివ్ కూలీలు ఉండగా 5500 మంది ధరఖాస్తు చేసుకున్నారు.ఉపాధి హామీ పథకం కింద కూలీలకు భత్యం ప్రభుత్వం రూ.300 చెల్లిస్తుండగా కొలతల ఆధారంగా రూ.230 వస్తుంది.నిబంధనల మేర పనులు నిర్వహించినప్పుడే కూలీ గిట్టుబాటు అవుతుందని అదికారులు పేర్కొంటున్నారు.అదికారులు అవగాహన కల్పించడంతో పాటు ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాది పనులకు కూలీలు అదిక శాతం హాజరవుతున్నారు.కూలీలకు ఎండ త్రీవత తట్టుకోవడానికి చల్లని పందిర్లు,కూల్ వాటర్,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,ఎమర్జెన్సీ కిట్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఎంపివో ఆధ్వర్యంలో మండల కార్యదర్శుల సమావేశం

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఎంపిడివో కార్యాలయంలో పిడిఐ రిపోర్టు సరి చేసుకోవడానికి బీర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశంలో గ్రామాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు గురించి ఎంపివో గంగరాజం కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా కోసం శనివారం 33 కెవి 11 కెవి ఫీడర్ చెట్ల కొమ్మలు తొలగింపు సందర్బంగా మల్లన్నపేట ఫీడర్ పరిధిలోని గ్రామాలు మల్లన్నపేట ,శ్రీరాములపల్లి, బీబారాజుపల్లి,శంకర్‌రావుపేట,వెంగళాపూర్,నందిపల్లి,గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉదయం 8.30 నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఎఇ దివాకర్ రావు తెలిపారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని శ్రీగంధం చెట్లు దగ్ధం

### భారీ నష్టం

*సారంగాపూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో ఎడమల తిరుపతిరెడ్డి,పాకాల నడిపి నర్సయ్య,పాకాల చిన్న మల్లయ్య ముగ్గరు రైతులకు చెందిన శ్రీగంధం చెట్లకు శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైనాయి.బాధిత రైతులు తెలిపిన వివరాలు ప్రకారం ఎడమల తిరుపతిరెడ్డి 2న్నర ఎకరాల్లో పాకాల నడిపి నర్సయ్య ఎకరన్నర ,పాకాల చిన్న మల్లయ్య ఎకరన్నర లో 3 సంవత్సరాల క్రితం 1800 శ్రీగంధం చెట్లను నాటినారు.ప్రమాదవశాత్తు చెట్లకు నిప్పంటుకోవడంతో సుమారు ఆరు ఎకరాలలో 1800 చెట్లు దగ్ధమయ్యాయని ముగ్గురు రైతులు వాపోయారు.ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరినారు.భారీ నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సప్లమెంటరీ పరీక్షలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయబడ్డ 19 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం జరిగిన ప్రథమ సంవత్సర ద్వితీయ భాష పరీక్షలో 1334 మంది విద్యార్థులకు గాను 1243 మంది విద్యార్థులు హాజరైనారు.91 మంది విద్యార్థులు గైర్హాజరైనారు.మద్యాహ్నం జరిగిన ద్వితీయ సంవత్సర ద్వితీయ భాష పరీక్షల్లో 665 మంది విద్యార్థులకు గాను 633 మంది విద్యార్థులు హాజరైనారు.32 మంది విద్యార్థులు గైర్హాజరైనారు.నేడు జరుగబోయే ఇంగ్లీష్ ప్రథమ సంవత్సర పరీక్షకు విద్యార్థలందరు సకాలంలో హాజరు కావాలని ఐదు నిమిషాల ఆలస్యం అయితే లోనికి అనుమతించబడరని పరీక్షల కన్వీనర్ బి.నారాయణ తెలిపారు.దూర ప్రాంత విద్యార్థులు ప్రథమ సంవత్సర పరీక్ష వ్రాసేవారు 8 గంటల 30 నిమిషాల వరకు పరీక్షా కేంద్రం చేరుకోవాలని మాద్యాహ్నం ద్వితీయ సంవత్సర పరీక్ష రాసే విద్యార్థులు రెండు గంటల వరకు పరీక్షా కేంద్రాన్ని చేరుకోవాలని వారికి కేటాయించిన సీట్‌లో కూర్చోవాలని తమ వెంట మొబైల్ ఫోన్,క్యాలిక్యులేటర్స్ ఇతర ఎలక్ట్రానిక్ డివైస్‌లు తీసుకొని రాకూడదని ఎలాంటి ప్రింటెడ్ మెటీరియల్ తమ వెంట తీసుకొని రాకూడదని ఈ సందర్బంగా తెలిపారు.ఎవరు కూడా ఆందోళన చెందకూడదని ఆందోళన చెందే విద్యార్థులు టెలి మానస్ 14416కు ఫోన్ చేసి ఆందోళన తగ్గించుకునే ప్రయత్నం చేయాలని సూచించారు.

## రాపోలు సాయిదీప్ రావు జ్ఞాపకార్థం బెడ్ బహుకరణ

*ఎండపల్లి,ప్రభాతవార్త :*





జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన రాపోలు శ్రీనివాస్‌రావు కుమారుడు రాపోలు సాయిదీపు రావు 5వ వర్ధంతి సందర్బంగా కుమారుడు సాయిదీప్ రావు జ్ఞాపకార్థంగా బెడ్‌ను అంబారిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గల గుల్లకోట సబ్ సెంటర్‌కు బెడ్‌ను బహుకరించారు.ఈ బెడ్ ఖరీదు దాదాపు 18 వేల రూపాయలు ఉంటుందని రాపోలు శ్రీనివాస్‌రావు తెలిపారు.ఈ సందర్బంగా గుండ గంగయ్య పెంజర్ల నరేష్ ఒజ్జల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూసారంతోనే మేలైన దిగుబడి

*రాయికల్, ప్రభాతవార్త:*



భూసారంతోనే మేలైన పంటల సాగు అవుతుందని ఎరిస్ ఆగ్రో ప్రతినిధులు పేర్కొన్నారు. రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఆధారంగానే రైతులు పంటలకు ఎరువులను వాడాలని సూక్ష్మ పోషకాలు పసరియగు పద్దతిలో సరైన సమయంలో సరైన మోతాదులో వాడాలని ఎరిస్ ఆగ్రో డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, జూనియర్ ఆఫీసార్ భరత్, మనోహర్, తిరుపతి, నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## టి-20 జట్టుకు ఎంపికైన కొడిమ్యాలకు చెందిన గడ్డం నితిన్ రెడ్డి

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ప్రారంభమయ్యే టి-20 ఉమ్మడి జిల్లా జట్టుకు కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం నితిన్ రెడ్డి ఎంపికయ్యారు.పెయింట్ ఆల్ఫోర్స్ క్రీడా మైదానంలో గురువారం నిర్వహిస్తున్న పోటీల్లో కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల జిల్లాల నుంచి సుమారు 15 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.బౌలింగ్,బ్యాటింగ్,ఫిల్లింగ్ విభాగాలలో పోటీలు నిర్వహించిన ప్రతిభ చూపిన 15 మంది క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్టుకు అనురాగ్ యూనివర్సిటీ బిటెక్ థర్డ్ ఇయర్ విద్యార్థి అయిన గడ్డం నితిన్‌రెడ్డిని ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు,మహేంద్రగౌడ్,పి.మనోహర్‌రావు,పేర్కొన్నారు.గడ్డం నితిన్‌రెడ్డి, ఎంపిక పట్ల తల్లిదండ్రులు,గ్రామస్తులు తోటి విద్యార్థులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## అదుపు తప్పి విద్యుత్ స్తంభంను డీకొన్న వ్యాను

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలోని హనుమాన్ దేవస్థానం దగ్గర వేములవాడ నుండి జగిత్యాల వెళ్లే డిసిఎం వ్యాన్ ఉదయం పూట డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభంను డీకొనడంతో పెను ప్రమాదం తప్పింది.వెంటనే విద్యుత్ అధికారులు విద్యుత్ సరపరా నిలిపివేసి మరమ్మత్తులు చేశారు. పెద్ద హనుమాన్ జయంతి పురస్కరించుకొని నిత్యం ఈ దారి వెంబడి వేములవాడ నుండి కొండగట్టు వరకు వాహన దారులు,హనుమాన్ స్వాములు కాలినడకగా ఉదయం పూట,రాత్రి వేళలో ఈ దారి వెంబడి వెళ్తుంటారు.ఈ రోడ్డు రద్దీగా ఉంటుందని స్థానికులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : జువ్వాడి కృష్ణారావు



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం పరిశీలించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతున్న విషయాన్ని రైతులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు సక్రమంగానే ఉందని, కానీ లారీల కొరత ఉందని కృష్ణారావు దృష్టికి తేవడంతో అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాల్సిందిగా అధికారులను కృష్ణారావు కోరారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాస చిన్న రమేష్ కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, దామెర శ్రీనివాస్, కనక నాగేష్, కాస సంజీవ్, కాస ప్రశాంత్, కాస దశరథం, రాగుల గణేష్, బోర్గం మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త: విద్యార్థులు ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకొని, మైనార్టీ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మక్కా మసీద్ వద్ద తమ పిల్లలను మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న వసతులను ముస్లిం సోదరులకు అవగాహన కల్పించి తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు మంచి ఆహారం, ఆటలు ఆడించడానికి వస్తువులు, ప్లే గ్రౌండ్ ఉందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్న చదువులు



చదవడానికి ప్రభుత్వం మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జావిద్, అజ్మత్, గౌస్, జలీల్ పాల్గొన్నారు.

# యూనిఫామ్స్ లుక్ అదిరిపోయేలా ఉండాలి

## జూన్ 5వరకు రెడీ చేయండి.. జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్స్ లుక్ అదిరిపోయేలా కుట్టాలని జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి అన్నారు. శుక్రవారం మానకొండూర్ కేంద్రంలో రుద్రమ మండల సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్వశక్తి మహిళలు కుడుతున్న యూనిఫామ్స్‌ను కలెక్టర్ పరిశీలించి, రోజుకు ఎన్ని డ్రెస్సులు కుడుతున్నారని మహిళలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే దుస్తులు సంవత్సర కాలంపాటు ధరించేలా డబుల్ స్టిచ్చింగ్ వేయాలని వారికి సూచించారు. మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని పేర్కొన్నారు. జూన్ 5వ తేదీ వరకు యూనిఫామ్స్ రెడీ చేయాలని అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన దారానికి సంబంధించిన ఖర్చులు తాను అందిస్తానని తెలిపారు. దీంతోపాటు క్లాత్ తీసుకువచ్చేందుకు అయ్యే రవాణా ఖర్చులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం మానకొండూర్‌లోని మండల సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న యూనిఫామ్స్ క్లాత్ కటింగ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. క్లాత్ కటింగ్ సంబంధించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్లాత్ వృధా కాకుండా జాగ్రత్తగా కటింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీధర్, ఏపీఎంలు నిరంజన్, సంతోష్, సీసీ జ్యోతి, మహిళలు పాల్గొన్నారు.





# ప్రారంభమైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

## డీఐఈవో ఆంజనేయరాజు

జనగామ టౌన్, మే 24 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు మొత్తం 65మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 492మంది హాజరు కావాల్సి ఉండగా 28మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 464మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 280మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 23మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 257మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 264మంది విద్యార్థులకు గాను 13మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 251మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 77మంది పరీక్షలు రాయాల్సి ఉండగా ఒకరు గైర్హాజరు కాగా 76మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. శుక్రవారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 772మంది విద్యార్థులకు గాను 51మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 721మంది విద్యార్థులు



హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 341మంది విద్యార్థులకు గాను 14మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 327మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలియచేశారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# టీపీసీసీ ఆధ్వర్యంలో పార్టీ పటిష్టత

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని మహేష్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీగద్దె నరహరి కోరారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సెక్రటరీ శ్రీగద్దె నరహరి ఆధ్వర్యంలో శుక్రవారం మెట్‌పల్లిలో పలువురికి కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో, మా కామాఖ్య హాస్పిటల్ జగిత్యాలలో గర్భిణీలకు, రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నత పదవులు చేపట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సెక్రటరీ శ్రీగద్దె నరహరి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి మహిపాల్‌రెడ్డి, సేవాదళ్ సభ్యులు వనతడుపుల వెంకటేష్, బెజ్జారపు ప్రశాంత్, ఉప్పులేటి నాగేష్‌కుమార్, వడ్లకొండ గణేష్, వెల్లుల్ల విజయ్, దొంతి అభిరామ్, గుర్రం రాము, కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పూదరి రాము టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌గౌడ్ జన్మదిన పురస్కరించుకొని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూదరి రాము గౌడ్, పెద్దపల్లి గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కోట రవి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మరింత ఉన్న స్థానాలకు ఎదిగి కాంగ్రెస్ పార్టీకి సేవా చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, (ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాణ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మాన కొండూర్ నియోజకవర్గం అభివృద్ధి నిధులు మంజూరుకు కృషి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విషయమై చర్చించినట్లు సమాచారం.

# ఘనంగా శ్రీ రేణుకమాత గడ పవన ఊరేగింపు

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం నుండి మొదలయ్యే శ్రీ రేణుక మాత సిద్ది యోగంలో భాగంగా శుక్రవారం రేణుక మాత గడ పవనం ఊరేగింపు ఘనంగా జరిగింది. గడ పవనాన్ని గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం శ్రీ రేణుక మాత జమదగ్ని కల్యాణం నిర్వహించనున్నారు. పెద్ద ఎత్తున మహిళలు గ్రామస్తులు గడపవనంలో పాల్గొని తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబును సస్పెండ్‌చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త : కేయూలో భూకబ్జాలకు పాల్పడిన పెండ్లి అశోక్‌బాబును వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ జాతీయకార్యవర్గ సభ్యులు మాచర్ల రాంబాబు కేయూ రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డిని డిమాండ్‌చేశారు. ఈమేరకు రిజిస్ట్రార్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. మాజీ వీసీ తాటికొండ రమేష్ హయాంలో జరిగిన కలెక్టర్ సర్వే రిపోర్టులో అశోక్‌బాబు భూకబ్జాలకు పాల్పడినట్లు తేలిందని దాని ఫలితంగా అశోక్‌బా బును ల్యాండ్ కమిటీ నుంచి కేయూ పాలక మండలి తొలగించిందని అన్నారు. భూకబ్జాలకు పాల్పడిన అశోక్‌బాబును ఏఆర్‌గా నియమించుకుని మాజీ వీసీ అవినీతికి పాల్పడ్డారని, వెంటనే అశోక్‌బాబును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో యూనివర్సిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు గట్టు ప్రశాంత్, సాయిచంద్ర, శేఖర్, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను నిరసిస్తూ టెక్స్‌టైల్ పార్క్ గేట్ ముందు నిరసన




**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

పవర్లూమ్ కార్మికుల సమస్యలపై ఛలో హైదరాబాద్ వెళ్తున్న సిఐటియు అనుబంధ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్క్ గేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్ మాట్లాడుతూ పవర్లూమ్ వర్కర్లకు గత ప్రభుత్వంఇచ్చిన విధంగానే 10శాతం యారన్ సబ్సిడీని ప్రస్తుత ప్రభుత్వం అందించాలని అన్నారు. సిరిసిల్లలో నెలకొన్న వస్త్ర సంక్షోభ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చేనేత జౌళి శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. పవర్లూమ్ కార్మికుల సమస్యలు తెలిపేందుకు కమిషనరేట్ వెళ్తున్న సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఇప్పటికైనా పవర్లూమ్ కార్మికులకు శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు. లేదంటూ పవర్లూమ్ కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శుభ శేఖర్, రాజశేకర్, సదానందం, వేణుగోపాల్, మహేష్, సంపత్, కార్మికులు తదితరులున్నారు.




## ట్రైనీ ఐఎఎస్ బృందానికి సన్మానం



**ఎల్లారెడ్డి పేట, ప్రభాతవార్త.**

ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో గత ఐదు రోజులుగా ట్రైనీ ఐఎఎస్ బృందం పర్యటించింది. శుక్రవారం పర్యటనను ముగించుకొని వెళ్తున్న ట్రైనీ ఐఎఎస్ బృందాన్ని బొప్పాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపిటిసి ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్, ఐకెపి వివోలు పాల్గొన్నారు.

## మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు అభినందనీయులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

పేద విద్యార్థులకు విద్యనందించేందుకు తోడ్పాటునందిస్తున్న మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు అభినందనీయులని పలువురు అన్నారు. ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటం వల్ల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ప్రైవేట్ టీచర్లతో విద్యను అందిస్తున్నారు. తద్వారా విద్యార్థులు గంగాధర గురుకుల పాఠశాలలో అత్యధిక సీట్లు సాధించారు. ఇందులో భాగంగా మల్లేష్ భాగ్య దంపతుల కుమారుడు హేమంత్ అదేవిధంగా గురుకుల పాఠశాలలో సీటు సంపాదించి, పదో తరగతి ఫలితాల్లో 10జిపిఎ సాధించాడు. ఈ సందర్భంగా హేమంత్‌ను అభినందిస్తూ మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావుతోపాటు పలువురు శాలువా కప్పి సన్మానించారు. పేద విద్యార్థులకు కోసం తోడ్పాటునందిస్తున్న మాజీ రైతు బంధు మండల అధ్యక్షున్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస రావు, గోవర్ధన్ రావు, మురళీ, దేవయ్య, దేవ కిషన్, భూమరాజు, శ్రీనివాస్, శీలం నర్సింలు, శీలం జితేందర్, సుమన్, వెంకటేష్, ఆంజనేయులు తదితరులున్నారు.



## వాకింగ్ ట్రాక్ ను పునరుద్ధరించాలి

**తిరుపతి యాదవ్**



**రామగిరి-ప్రభాతవార్త**

రామగిరి మండలం సెంటినరీకాలనీ, రుద్రవందేవి స్టేడియంలోని వాకింగ్ ట్రాక్ ను పునరుద్ధరించాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఆర్జీ-3 జీఎం ను కోరారు. ఈ మేరకు ఆర్జీ-3 జీఎం ఎన్ సుధాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. వాకింగ్ ట్రాక్ గుంతల మయంగా మారి రాళ్ళు పైకి లేచి వాకింగ్ చేయడానికి వాకర్లకు ఇబ్బందిగా మారిందన్నారు. సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల నుండి యువకులు, మహిళలు, వృద్దులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తారని అలాంటి వాకింగ్ ట్రాక్ పై గుంతలు, రాళ్ళు లేకుండా వాకింగ్ చేయడానికి వాకింగ్ ట్రాక్ కు మరమ్మతులు చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. రానున్నది వర్షాకాలం కాబట్టి వాకింగ్ చేయుటకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాకింగ్ ట్రాక్ పునరుద్ధరించాలని ఆయన తెలిపారు.

## రాయపర్తి మండల కేంద్రంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**రాయపర్తి, మే 24, ప్రభాతవార్త :**

రాయపర్తి మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి డోర్ టు డోర్ గ్రాడ్యుయేట్స్ కలిసి వాళ్లకు ఓటు ఏ విధంగా చేయాలని వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్నకు రెండో నెంబర్ గుర్తుపై మొదటి ప్రాధాన్యత ఓటు ఒకటి వేసి గెలిపించగలరని, గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. ఇట్టి ప్రచారంలో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు, ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఊగామునిత, బీసీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, మండల అధ్యక్షులు, మచ్చ కుమార్ స్వామి, గుగులోత్ శ్రీనివాస్, అఫ్రోజ్, మండల యూత్ అధ్యక్షులు మొహమ్మద్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ పిఎసిఎస్సి డైరెక్టర్ కుంట రమేష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, మచ్చ నిలయ, గ్యార భిక్షపతి, పాల్వంచ కోటేశ్వర్, గోవర్దన్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, రఫీ, గుగులోతు విజయ్ కుమార్, మాల్యాల నరసింహమూర్తి, అయిత కమలాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్ యూత్, కోతి కళ్యాణ్, సచిన్ ముద్ర బోయిన నాగరాజు, రాయపర్తి టౌన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తా



**ఇల్లంతకుంట, మే 24, ప్రభాతవార్త :**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఇల్లంతకుంట ఎంపీటీసీ ఒగ్గు నరసయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం రోజున ఆయన వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులను అభినందించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో క్రీడాకారులు పలు క్రీడలు ఆడుకునేందుకుగాను క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయుటకు యువజన సంఘాల సభ్యులతో కలిసి కృషి చేస్తానని ఎంపీటీసీ అన్నారు. సెలవులలో సమయం వృధా కాకుండా విద్యార్థులందరూ శిక్షణ శిబిరంలో వారికి నచ్చిన క్రీడాలలో శిక్షణ తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులు సెలవులలో సమయం వృధా చేసుకోకుండా క్రీడాలలో రాణించడం వల్ల భవిష్యత్తులో వారికి ఉద్యోగార్జనలో ఉపయోగపడుతుందని అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడలలో కూడా రాణించాలని దాంతో దేహదారుఢ్యత మానసిక ఉల్లాసము లభిస్తాయని అన్నారు. శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు డి. శివరాం కే నరేష్ నర శ్రీనివాసరెడ్డి మామిడి శ్రీనివాస్‌ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసరి శివరాం విద్యార్థులు క్రీడలలో కూడా రాణించాలని దాంతో దేహదారుఢ్యత మనసిక ఉల్లాసము లభిస్తాయని అన్నారు. శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు డి శివరాం కే నరేష్ నర శ్రీనివాసరెడ్డి మామిడి శ్రీనివాస్‌ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాసరి శివరాం ఒగ్గు మధు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులకు కూలిన చెట్లు

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

పాలకుర్తి మండలంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలులకు, వర్షానికి చెట్లు నేల కూలడంతో పాటు వర్కర్స్ కాలనీలో భారీ వృక్షం నెలకొరిగింది. గత 50 సంవత్సరాల నుండి ఉన్న భారీ వృక్షం కంపెనీ కార్మికుడు కండె రాజ్ కుమార్ క్వార్టర్ పైన పడడంతో రేకులు విరగడంతో పాటు గోడలు బీటలు వారాయి. దీంతో ఇంట్లో ఉన్న కుటుంబం ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. వర్షం తగ్గిన అనంతరం కాలనీవాసులు అంతా రాజ్ కుమార్ ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను తెలుసుకున్నారు.


## పిడుగు పాటుతో రైతు మృతి చెందడం బాధాకరం

**బిఆర్ఎస్ నేత బొల్లి రాంమోహన్**

**బాధిత కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ గ్రామానికి చెందిన రుద్రారపు చంద్రయ్య అనే రైతు ఇటీవల పిడుగు పాటుతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు బొల్లి రాంమోహన్ పరామర్శించి, పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగు పాటుతో రైతు మృతి చెందడం బాధాకరమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పరంగా చంద్రయ్య కుటుంబానికి అండగా ఉండి ఎమ్మెల్యే కెటిఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి ఆదుకుంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. చిన్న పిల్లలు ఉన్న ఈ నిరుపేద రైతు కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ పిట్ల నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బండి జగన్, పూర్ణ చందర్, దేవరాజు తదితరులున్నారు.



# రాజపల్లిలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులు భేష్

**- కలెక్టర్ పమేలా సత్పతి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనులు భేష్ గా ఉన్నాయని కలెక్టర్ పమేలా సత్పతి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతి హుజురాబాద్ మండలంలోని రాజపల్లి గ్రామంలోని ఆదర్శ పాఠశాల పనులను ఆకస్మికంగా పర్యవేక్షించారు. పనుల్లో భాగంగా మేజర్, మైనర్ రిపేర్స్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిఫికేషన్, బేస్‌మెంట్ లో పడిన నర్రలను పూడ్చటం తదితర పనులు 100 శాతం పూర్తవడంతో కలెక్టర్ పమేలా సత్పతి సంతృప్తి వ్యక్తం చేశారు. రాజపల్లి గ్రామం లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయుటకు కృషి చేసిన ఎంపిడీవో, ఏఈ, ఎంఈవో, వివో ఈర్ల వనమాల, ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్ లను అభినందించారు. మండలంలోని మిగతా పాఠశాల పనులు త్వరితగతిన 100 శాతం పూర్తి అవ్వాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు రంగోజీ శ్రీనివాస్ ని ఎంత మంది చదువుతున్నారని ప్రశ్నించి 32 మంది ఈ పాఠశాలలో విద్యార్థులు ఉండడం, మొక్కలతో



పరిసరాలు, కాంపౌండ్ వాల్ చక్కగా ఉండడం చూసి హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట తహాశీల్దార్ కె. విజయ్ కుమార్, ఎంపిడివో తూర్పాటి సునీత, ఎంఈవో కేతిరి వెంకట నరసింహా రెడ్డి, ఏఈ మల్లారెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ అనురాధ, సిఆర్పి శనిగరం సుధామన్ పాల్గొన్నారు.

# ప్రైవేట్ కు ధీటుగా వైద్య సేవలు అందించాలి

**- అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ దవాఖానాల్లో వైద్య అధికారులు, సిబ్బంది సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు రెండు గంటల పాటు వైద్య సేవలను పర్యవేక్షించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. డాక్టర్లు, సిబ్బంది మంచిగా సేవలందిస్తున్నారా... లేదా అని అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్ థియేటర్, మందులు నిల్వ ఉంచే గది, మెటర్నిటీ వార్డు, లేబర్ రూమ్ తో పాటు పలు వార్డులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతోను మాట్లాడారు. వైద్య సేవలకు సంబంధించి వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైనా సేవలు అందించాలని సూచించారు. ప్రైవేట్ దవాఖానా కంటే ప్రభుత్వ దవాఖానాల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అత్యుత్తమ సేవలతోనే ప్రభుత్వ వైద్యం పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని, సాధారణ ప్రసవాలు పెరిగేలా కృషి చేయాలని సూచించారు. రోగులకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించాలని పేర్కొన్నారు. మందులకు కొరత లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలని, ఎమర్జెన్సీ మందులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా అదనంగా వైద్య సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



నిరంతరం విద్యుత్ ఉండేలా చూసుకోవాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ జరపాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. దవాఖానకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావచ్చని వైద్యాధికారులకు సూచించారు. వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా ల్యాబ్ ను పరిశీలించి రోజుకు ఎంత మందికి పరీక్షలు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దాదాపు 500 మందికి పరీక్షలు చేస్తున్నామని సిబ్బంది వివరించారు. అదే విధంగా ఇంక్యుబేటర్ గదిని సందర్శించి అందులో చికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లోను వైద్య సేవల్లో నిర్లక్ష్యం పనికి రాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ బి. చందు, ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ రాజేందర్ రెడ్డి, తహాశీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడివో సునీత, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, వాణిలత, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు

# జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

**రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పనిచేయాలని,నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి అధికారులకు వివరించారు.గుర్తు తెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు.దోపిడి, దొంగతనాలు ఇతర రకాల నేరాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలని తెలిపారు.దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీంను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నేర నియంత్రణ చర్యలలో కీలకపాత్ర పోషించే సిసి కెమెరాల ఏర్పాటులో ప్రజలకు సిసి కెమెరా ఉపయోగాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలను,వ్యాపారులను భాగస్వాములను చేయాలని,జిల్లాలో ఎక్కడెక్కడ సిసి కెమెరాలు ఎన్ని ఉన్నాయి,ఎన్ని కెమెరాలు పనిచేయు స్థితిలో ఉన్నాయి,ఇంకా ఎన్ని ప్రదేశాల్లో అవసరం ఉన్నాయో పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు వాహన తనిఖీలు చేయాలని,జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో,గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు.ఇతర జిల్లాల



నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలాలను కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలు పరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.రాజీపడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం....** జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయాలు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని తెలిపారు.సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని నాణ్యమైన విత్తనాలు,ఎరువులు రైతులకు అందించాలని సూచించారు.మార్కెట్లో బిటి3 పత్తి విత్తనాలను ఎలాంటి పర్మిషన్ లేదు అనుమతి లేని విత్తన విక్రయాల దారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు.విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని,తప్పనిసరిగా బిల్ అడిగి తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లోకి వచ్చే విత్తనాలు,అమ్మేవారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు.ఎవరైనా గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు అమ్ముతుంటే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని వాటిని కొనవద్దని సూచించారు.గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయవద్దని వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వ్యవసాయ అధికారులకు తెలుపాలని లేదా డయల్ 100కు కాల్ చేయాలని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని టీం జిల్లాలో వ్యవసాయ అధికారులు సహాయంతో అన్ని ఎరువుల దుకాణాలలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డిఎస్పీలు రవీంద్ర కుమార్,రఘుచందర్,ఉమామహేశ్వర రావు,గంగారెడ్డి,వ్యవసాయ అధికారులు, డిసిఆర్బీ, సిసిఎస్,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నరేష్ ఖాన్,సిఐలు,ఎస్సైలు డిసిఆర్బి,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం తగదు

**- రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ అజయ్ కుమార్**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైదన సేవల్లో నిర్లక్ష్యం తగదని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలను తెలుసుకొని నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రసవాలు ఎక్కువ జరిగే విధంగా వైద్యులు, సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నూతన భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలన్నారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ షాజిద్ అహ్మద్, వైద్యులు అమరేశ్వర్, పెంచలయ్య, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి మార్కెట్‌లో రైతులను

# మోసం చేస్తున్న కమిషన్ ఏజెంట్లు

**హమాలీలకు వరుస కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వక మోసం చేస్తున్నారు.**

**భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మామిడి మార్కెట్‌లో రైతులను హమాలీలను కూలీలను మామిడి మార్కెట్ కమిషన్ ఏజెంట్లు మోసం చేస్తున్నారని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి కార్యదర్శి వెన్న సురేష్,కార్యకర్తలు కలిసి శుక్రవారం మామిడి వ్యవసాయ మార్కెట్లో సందర్శించి అక్కడ ఉన్న రైతుల కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వెన్న సురేష్ మాట్లాడుతూ ముఖ్యంగా బండిపల్లి టన్నుకు 35 వేల రూపాయల కమిషన్ ఏజెంట్లు రైతులకు ఇస్తుంటే మార్కెట్ కమిటీ కార్యదర్శి మాత్రం పత్రికలు ఇచ్చిన సమాచారం ప్రకారం సరాసరి 45 వేల రూపాయలని చెప్పడం అన్యాయమైన విషయమని సరే ఒకసారి అంటే అత్యల్పం 35వేల రూపాయలు టన్నుకు అత్యధికం 55 వేల రూపాయలు టన్నుకు ఏ రైతు దగ్గర కొనుగోలు చేశారో చూపగలగుతారా కార్యదర్శి అని అడిగారు.ప్రజలను రైతులు నమ్మించే ప్రయత్నం చేసి ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని నమ్మించే ప్రయత్నం జరుగుతుందని అనుమానం కలుగుతుందని మా కలుగుతున్న అనుమానాన్ని దూరం చేసే ప్రయత్నం మీరే చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హమాలీలకు టన్నుకు 216 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇష్టారీతిగా 1,50,200 ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అలాగే మామిడి తోటలో పనిచేయించుకోవడానికి వలస కూలీలను తీసుకెళ్తున్న వ్యక్తులు వారికి సరియైన వేతనాలు ఇవ్వకుండానే మహిళలకు ఓ వేతనం పురుషులకు మరో వేతనం ఇచ్చి శ్రమ దోపిడి చేస్తున్నారని ఈ విషయాన్ని కార్మిక శాఖ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకులు వెన్న మహేష్, ఎఐటియుసి నాయకులు దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినన్ని బస్సులను అందుబాటులో ఉంచాలి

**- బస్సులు ఏమైనా మరమ్మత్తులు అవసరమైతే వెంటనే చేయించాలి**
**- కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త :** కరీంనగర్ జోన్ పరిధిలోని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం ఆర్టీసీ రీజియన్‌ల రీజనల్ మేనేజర్లు, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు, డిపో మేనేజర్లతో శుక్రవారం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ సి.వినోద్ కుమార్, రీజియన్‌లు, డిపోల పనితీరును సమీక్షించారు. రీజియన్‌ల లాభనష్టాలు, మహాలక్ష్మి పథకము తరువాత పెరిగిన ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగినన్ని బస్సులను అందుబాటులో ఉంచాలని, బస్సులకు ఏవైనా మరమ్మత్తులు అవసరమైతే వెంటనే అట్టి మరమ్మత్తులు చేసి మంచి కండీషన్ గల బస్సులను డ్రైవర్‌లకు అందించాలని సూచించారు. ప్రతి ఒక్క ట్రిప్పులో అదనంగా ముగ్గురు లేదా నలుగురు ప్రయాణీకులకు అదనంగా జారవేసి సంస్థ ఆదాయం పెంపొందించుటకు సిబ్బందిని ప్రేరేపించాలని సూచించారు. ఈ



సమీక్షా సమావేశానికి రీజనల్ మేనేజర్లు సోలమన్, వెంకన్న, శ్రీలత, జానీరెడ్డి, ఎన్.సుచరిత, డిప్యూటీ రీజనరల్ మేనేజర్లు కె.సత్యనారాయణ, ఎస్.భూపతిరెడ్డి, భానూకిరణ్, మాధవరావు, సరస్వతి, పవిత్ర, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## వీ4 హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త :** కరీంనగర్ పట్టణం తిరుమల నగర్‌లో నూతనంగా నిర్మించిన హోటల్ వీ4ను శుక్రవారం కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు హోటల్ నిర్వాహకులు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, కాసర్ల ఆనంద్, కచ్చు రవి, నాయకులు నక్క కృష్ణ, ఉప్పు సురేష్, హోటల్ నిర్వాహకులు సర్దార్ ఇంద్రజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపిఎస్**
**- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ లో ప్రారంభమైన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ పోటీలు**





**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం, స్వీయ క్రమశిక్షణ ఏర్పడుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపిఎస్ పేర్కొన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూకలమర్రి హైస్కూల్ లో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపిఎస్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని, చెడు వ్యసానాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు మాధకద్రవ్యాల వలన కలుగు అనార్ధలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ - 2024 లో భాగంగా ఈ క్రీడ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటున్నాయని అన్నారు. క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటూ ముందకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా, ఆరోగ్యంగా ధృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు. క్రీడా ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకోని ముందుకు వెళ్ళడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగేంద్ర చారి, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి, సిబ్బంది రాజశేఖర్, తిరుపతి, సతీష్, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు ఉన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు రాక కోసం ముస్తాబవుతున్న మంథని మున్సిపల్ కార్యాలయం



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు తొలిసారిగా మంథని మున్సిపాలిటిలో అడుగు పెట్టడం కోసం మంథని మున్సిపాలిటిని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. మంథని మున్సిపాలిటిగా ఏర్పాటైన నాటినుండి మంత్రి శ్రీధర్‌బాబు మున్సిపల్ కార్యాలయానికి రాలేదు, ఇంతకుముందు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఉండటంతో మంత్రి శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే హోదాలో, మంత్రి హోదాలో మున్సిపల్ కార్యాలయానికి రాలేదు. అవిశ్వాసం ద్వార బిఆర్ఎస్ మున్సిపల్ చైర్‌పర్సన్‌ను తొలగించిన తరువాత కాంగ్రెస్ పార్టీకి చెందిన పెంద్రు రమ సురేష్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన తరువాత మున్సిపల్ కార్యాలయం రూపురేఖలను మార్చివేస్తున్నారు. త్వరలో నిర్వహించే మున్సిపల్ ప్రత్యేక సమావేశానికి మంత్రి శ్రీధర్‌బాబును ఆహ్వానించిన నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మూడు రంగులతో మున్సిపల్ కార్యాలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. అదేవిధంగా సమావేశ మందిరాన్ని గతంలో కాకుండా ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. నూతనంగా తయారు చేస్తున్న సమావేశమందిరాన్ని మంత్రి శ్రీదర్‌బాబు ప్రారంభించనున్నారు.

**మంథని మున్సిపాలిటికి మంత్రిని ప్రత్యేకంగా ఆహ్వానించాం**
**- చైర్‌పర్సన్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి**

మంథని మున్సిపాలిటిపైన కాంగ్రెస్ జెండాను ఎగురవేసిన అనంతరం మంథని ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీదర్‌బాబు తాము ప్రత్యేకంగా మున్సిపాలిటికి రావాలని ఆహ్వానించామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి తెలిపారు. గత మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానిక ఎమ్మెల్యే కు ఇవ్వాల్సిన ప్రోటోకాల్ కూడ ఇవ్వలేదని అందుచేత తాము పూర్తిస్థాయిలో ప్రోటోకాల్ ప్రకారం స్తానిక ఎమ్మెల్యే రాష్టమంత్రికి గౌరవమర్యాదలు దక్కేవిధంగా చూస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయం సుందరంగా తీర్చిదిద్దటమే కాకుండా సమావేశ మందిరాన్ని ప్రత్యేకంగా తయారు చేయటం జరిగిందని మంత్రి శ్రీధర్‌బాబును ముఖ్యఅథితిగా మున్సిపల్ సమావేశానికి ఆహ్వానించామని మంత్రి రాకకోసం కార్యాలయాన్ని ముస్తామబు చేస్తున్నామని ఆమె తెలిపారు.



## రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలి

**- కాట్నపల్లి వినాయక రైస్ మిల్ గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని వినాయక రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియను, గోదాంను అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు మిల్లుల వద్ద ఎలాంటి కోత విధించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులున్నారు.



## నరసింహా స్వామి మీ వసతి గృహాల పరిశుభ్రతకు దిక్కెవరు..?

**అపరిశుభ్రతకు నిలయంగా మారిన గుట్ట కింది వసతి గృహాలు**
**గుడి ఆదాయంలో పరిశుభ్రతకు నిధులు లేవా..?**

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** బీర్‌పూర్ మండలంలో అతిపెద్ద దేవాలయమైన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం గుట్టకింది వసతి గృహాలు అపరిశుభ్రంగా మారి యాత్రికులకు,చుట్టుప్రక్కల వ్యవసాయదారుల పొలాలకు చాలా ఇబ్బందికరంగా మారుతున్నట్లు తెలిసింది.పూర్తి వివరాల్లోకి వెళితే నరసింహ స్వామి దేవస్థానం మొక్కుల కొరకై చుట్టుప్రక్కల గ్రామాల నుంచి ప్రతి నిత్యం చాలా మంది భక్తులు వచ్చి దర్శించుకొని వెళుతారు.గుట్ట కింద ఉన్న పెద్ద మర్రిచెట్టు నీడన,వసతి గృహాలలో వంటలు చేసుకొని భోజనాలు చేస్తారు.గతంలో వసతి గృహాల పరిశుభ్రత కొరకు గ్రామ పంచాయతీ నుండి టెండర్ ప్రక్రియ ద్వారా పరిశుభ్రం చేపించేవారు.గత జాతర వరకు గ్రామ పంచాయతీ తరపున పరిశుభ్రతను పాటించేవారు.తర్వాత టెండర్ ప్రక్రియ రద్దు చేయడంతో కానీ గత నాలుగు నెలల నుండి ఎవరు పరిశుభ్రం చేయడం లేదు.అందువలన యాత్రికుల బోజనాల విస్తరాకులు,ప్లాస్టిక్ వ్యర్ధ పదార్థాలు వసతి గృహాలలో మర్రికింద నిల్వ ఉండటంతో దుర్వాసనతోయాత్రికులు ఇబ్బంది పడుతున్నారు.అంతే కాకుండా పంట పొల్లాలోకి విస్తరించి రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయమై ఆలయ నిర్వాహక అధికారిని సంప్రదించగా ఇది గ్రామ పంచాయతీ పరిధికి సంబంధించినదని తెలిపారు.గ్రామ కార్యదర్శిని సంప్రదించగా అది గ్రామం పంచాయతీ బాద్యత కాదని తెలిపారు.గుట్ట కింద పరిశుబ్రత మరెవరి బాద్యతో తెలియడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా దేవాలయ గ్రామ పంచాయతీ అదికారి సిబ్బంది కల్పించుకొని గుడి పరిశుబ్రత ఎవరి బాద్యతనో నిర్ణయించి ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉంచాలని భక్తులు కోరుతున్నారు.గుడి ఆదాయ సేకరణలో ఎండోమెంట్,గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉన్నశ్రద్ధ గుడి పరిశుభ్రతలో కూడా చూపాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.



# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు ఆమోదింపుపై హర్షం



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రకటించడం పట్ల శుక్రవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వెలిబుచ్చారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నకు గుర్తుగా రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో బాటుగా కేబినేట్‌కు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన రాజ్యాధికారం కోసం కుల వృత్తుల వారితో స్వంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొగులాయిలపై గేరిల్ల యుద్ధం చేసి గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా పేరు ప్రఖ్యాతలు గడించిన విప్లవ వీరుడి పేరును జిల్లాకు పెట్టడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు తాళ్ళపెల్లి తిరుపతి, బీసీ సంఘం యువత ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలను నిలిపివేయాలని ఎన్జీటీ కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

మానేరు పరివాహాక ప్రాంతంలో ఇసుక క్వారీలను నిలిపివేయాలని, అధికారులపై జరిమానా విధిస్తూ ఎన్జీటీ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఉత్తర్వులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుమ్మేటి సమ్మిరెడ్డి రైతులు, ప్రజలు సిఎం రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మానేరు పరివాహాక ప్రాంతంలో ఇసుక రవాణా నిలుపుదల కోసం ప్రజాస్వామ్య పోరాటాలు చేసిన అనేక మంది రైతుల పైన యువకుల పైన అక్రమ కేసులు బనాయించి కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాపూర్ అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అవినీతి అధికారులైన కొంత మంది పోలీసులు కలిసి నానా రకాలుగా రైతులను, ప్రజలను వేధింపు చేశారని పేర్కొన్నారు. ఎన్ని వేధింపులకు గురి చేసిన నిర్విరామంగా ఇసుక మాఫియా పై పోరాటం చేసిన సుధాకర్ ని శాలువాతో సన్మానించారు. గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పు ప్రకారం అధికారులపై వెంటనే జరిమానా వసూలు చేసి నష్టపోయిన రైతులకు అందింపజేయాలని, అప్పటి రైతుల పైన పెట్టిన అక్రమ కేసుల పై విచారణ జరిపి వెంటనే తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి ఇక్కడి ఇసుక అక్రమ రవాణా దోపిడి పైన అక్రమ కాంట్రాక్టర్ విధానం పైన పూర్తి అవగాహన ఉందని, గతంలో పలు సందర్భాలు హుజురాబాద్ కు వచ్చిన వేళల హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ల పైన ప్రభుత్వాధికారుల పైన ప్రభుత్వ ఆరోవర్ యాక్ట్‌ను ఉపయోగించి అక్రమంగా ప్రభుత్వ ఖాజానాకి గండి కొడుతూ దోచుకున్న రూ. 1000 కోట్లను రికవరీ చేయాలని, చట్టపరమైన, శాఖపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని సిఎం కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మానేరు పరిరక్షణ సమితి నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి, ఎండి. సలీం, మైస మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఏ ల కన్నీటి బాధలు తీరేనా

## కాంగ్రెస్ ప్రభుత్వం విఆర్ఏ ల కష్టాలు చూస్తుందా

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రంలోని గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విఆర్ఏ లను 2023 అక్టోబర్ 8న గ్రామపంచాయతీ విధుల నుండి తొలగించి డ్యాముల పైన, చెరువు కట్టల పైన కెనాల్ ల పైన విఆర్ఏ లను నియమించి పనులు చేయిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విఆర్ఏలను ఆదుకోని ఎప్పటిలాగే గ్రామాలలలో నియమించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విఆర్ఏ లు వేడుకుంటున్నారు. తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏడు నెలల జీతం ఇ వ్వలేదని, ఎర్రటి ఎండలో డ్యామ్ కట్టలపై, చెక్ డ్యాం లపై, కెనాల్ కట్టలపైన పిచ్చి మొక్కలు తొల గిస్తున్నామని వాపోతున్నారు. ఎండ అనక... వాన అనక పనిచేస్తు న్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండు నెలల జీతం వచ్చాయని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మా విఆర్ఏల పైన దృష్టి సారించి ఎప్పటిలాగే గ్రామాలలో నియమించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విఆర్ఏ లు వేడుకుంటున్నారు.

# కడుపు నొప్పితో బాలిక ఆత్మహత్య

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన గట్టు సాయి కీర్తన సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ళలో ఇంటర్ పూర్తి చేసుకోని ఇంటి వద్దనే ఉంటుంది. బాలికకు నెలసరి వచ్చినప్పుడు విపరీతమైన కడుపు నొప్పి వస్తుందని బాధ భరించలేక ఈనెల 17న గడ్డి మందు తాగగా గమనించిన తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హన్మకొండ హజరా ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందగా తండ్రి గట్టు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి శుక్రవారం తెలిపారు.

# వేసవిలో వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి

## మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలలప్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి ఉపాధిహామీ కూలీలు పనిచేస్తున్న ప్రాంతానికి వెళ్లి వారికి పలు సూచనలు చేశారు. ఎండాకాలంలో తీసుకోవాల్సి న ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సదానందం,సిహెచ్‌ఓ ఖలీముద్దీన్,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలి

## సామాజిక సేవకులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని, కార్పొరేట్ పాఠశాలలను రద్దు చేయాలని సామాజిక సేవకులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను వెంటనే రద్దు చేసి వాటి స్థానంలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజలు దోపిడిని నిర్వహిస్తున్నాయని వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల వల్ల చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ లను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా నోట్‌బుక్స్ అమ్ముతున్నారని, వాటిపై స్థానిక విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గణేష్, మహేష్,

హుజూరాబాద్ వార్త

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పోస్టర్ విడుదల చేసిన ఎస్సై కిరణ్‌రెడ్డి

**గంగాధర,ప్రభాతవార్త.**



ఆన్‌లైన్‌లో ఎవరిని నమ్మవద్దని సైబర్ నేరగాళ్ళ చేతిలో చిక్కుకోవద్దని సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై కిరణ్‌రెడ్డి అన్నారు. గంగాధర మండలం పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరాలకు నివారణ అంశంపై పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరిని గుడ్డిగా నమ్మవద్దన్నారు.వాట్సఫ్ గ్రూపుల్లో ఎపిర ఫైల్స్ పంపి అది ఇన్‌స్టాల్ చేసుకుంటే లాభం ఉంటుందని మాయ చేస్తున్నారని అన్నారు. తద్వారా మొబైల్ వారి కంట్రల్లోకి వెళ్తుందని అన్నారు. ఆ మొబైల్ నుండి బ్యాంకు లావాదేవిలు చేసుకుంటారని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా యువజన అవార్డు గ్రహీతా గజ్జెల అశోక్ అరెపల్లి రమేష్,గజ్జెల రాజ్‌కుమార్,గడ్డం ప్రణీత్,తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి మన చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**




వేములవాడ రూరల్ మారుపాక గ్రామానికి చెందిన అవధూత గంగయ్యకు ప్రమాదవశాత్తు అగ్రహారం గ్రామ సమీపంలో ఆక్సిడెంట్ జరిగింది. ఈ యాక్సిడెంట్ లో కాలు, చేయి విరగగా లివర్ లో క్రాక్ రావడంతో హస్పటల్ లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నాడు. రెక్కాడితే గాని డొక్క ఆడని పరిస్థితి అతని కుటుంబానిది. చేతిలో చిల్లి గవ్వలేని పరిస్థితిలో సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయంలో మన చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకురాగానే వారికి ట్రస్ట్ నుండి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైభవంగా రథోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం రథోత్స వం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రథోత్స వం పై ఆశీసులైన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి వీణవంక గ్రామంతో పాటు రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి, నర్సి ంగాపూర్ నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## విత్తన కొనుగోలుపై రైతులుకు అవగాహన సదస్సు

### మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం కుమ్మరికుంట,వడ్కాపూర్,చీమలపేట గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో 2024-25 వానాకాలం సీజను ప్రారంభం అవుతున్న సందర్భంలో విత్తన కొనుగోళ్ళలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఎఈవోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష మాట్లాడుతూ వివిధ రకాల విత్తనతాలు,ఎరువులు కొనేటప్పుడు రైతు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. విత్తతనాలు కొనేటప్పుడు రైతులు దుకాణం నుండి రషీదు తప్పకుండా తీసుకోవాలి అని,ప్రభుత్వ అనుమతితో లైసెన్సు పొంది ఉన్న విత్తన,ఎరువు,పురుగు మందుల దుకాణాల వద్దనే విత్తతనాలు కొనాలని,విత్తన సంచుల రశీదుపై ముద్రలు,తేది,తేమశాతం తగిన ప్రామాణికాలని పరిశీలించి తీసుకోవాలని తెలిపారు. అలాగే పంట కొత వచ్చేంత వరకు కూడా విత్తన కొనుగోలు రశీదులు ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విత్తనాలు అమ్మే డీలర్లు కచ్చితంగా రైతు వారిగా వివరాలు నమోదు చేసుకుంటూ స్టాక్ రిజిష్టర్‌లో వివరాలను పొందు పరచాలని,డీలర్లు దుకాణం ఎదుట ధరల పట్టిక లను ఉంచాలని ఏవేని నకిలి విత్తనాలు,ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు జి.కిరణ్మాయి, టి.రాకేష్,డి.శ్రీవాణి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఆదివాసీలపై నరహంతక మోడీ ప్రభుత్వ సైనిక దాడులను ఖండించండి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

భారత ప్రభుత్వం ఆదివాసీలపై జరుపుతున్న నరహంతక సైనిక దాడులను తక్షనమే రద్దు చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఐఎఫ్‌టియు పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ నక్సలైట్ల సాకుతో స్వదేశీ, విదేశీ, బడా కార్పొరేట్ సంస్థలకు ప్రధానంగా ఆదాని, అంబానీలకు నిక్షిప్తం ఖనిజ సంపదను దోచి పెట్టడానికి, వారికి ఆర్థిక ప్రయోజనాలను సమకూర్చే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను వేరు చేసే ప్రక్రియలో భాగంగా 2024 జనవరి నుంచి నేటి వరకు 120 మంది ఆదివాసి గిరిజన ప్రజలను కనీసం కనికరం లేని అత్యంత అమానుషంగా, అమానవీయమైన రీతిలో ఆరు నెలల పాప మొదలు 18 సంవత్సరాల యువతి యువకులను భారత ప్రభుత్వం హత్య చేసిందని, ఈ మారుణ హోమం పెద్ద ఎత్తున నేటికి కొనసాగుతుందని, అందులో భాగంగానే 29 మం ఆదివాసి యువతీ, యువకులను ఆదివాసి హక్కుల కోసం నిస్వార్థంగా, నిజాయితీగా ఎంతో అంకిత భావంతో పని చేస్తున్న మావోయిస్టు పార్టీకి చెందిన వారిని దారుణంగా హత్య చేసి ఎదురు కాల్పుల పేరిట ప్రకటించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌కు నిరసనగా పౌర, మానవ హక్కుల సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గుండేటి మల్లేశం, కోశాధికారి నాగ భూషణం, సహాయ కార్యదర్శి పుట్ట పాక స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సంబోజి ప్రసాద్, రాజనర్సు, చింతల శేఖర్ తదితరులున్నారు.

## మృతుడు విజయ్ కుటుంబానికి కాంట్రాక్టర్ నష్టపరిహారం చెల్లించాలి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖనిలోని మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో నూతన బిల్డింగ్ నిర్మిస్తున్న సందర్భంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైందని, ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా నిర్మిస్తున్న తరుణంలో అతి పెద్ద గోతి తీయడంతో అందులో పడి గోదావరిఖని విఠల్ నగర్‌కు చెందిన రావుల విజయ్ మృతి చెందడం జరిగిందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) నగర సమితి నాయకులు అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేష్, నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య, నాయకులు ప్రసాద్, సుద్దాల అనురాజ్ మృతి చెందిన విజయ్ ఇంటికి శుక్రవారం వెళ్లి, వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. దళిత నిరుపేద కుటుంబానికి చెందిన వాడు చనిపోతే కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీనిపై మానవ హక్కు కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కుటుంబానికి నష్టపరిహారం అందించే వరకు డిహెచ్‌పిఎస్ పోరాడుతుందని వారు హెచ్చరించారు.

## కార్మికులకు తలపాగాల పంపిణీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో ఎండలో పని చేస్తున్న 30 మంది కార్మికులకు తమ సొంత ఖర్చులతో తలపాగాలు (టవల్స్) అందించారు. ఎండలు ఎక్కువగా కొడుతున్న కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సతీష్, కుక్క మల్లేష్, క్యాదాసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎలకలపల్లి గేట్ వీర్లపల్లి, లక్ష్మిపురం, చైతన్యపురి కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నగర కమిషనర్‌కు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కందుల సతీష్ శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఆయా ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మురికి కాలువల్లో పూడిక తీయించాలని, అదేవిధంగా వెలగని వీధి దీపాల స్థానంలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేసి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### - ఎస్ఐ శ్రావణ్ కుమార్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొని పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. మండలంలోని కాట్నపల్లె రైతు వేదికలో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఊర్లో నకిలీ విత్తనాలు, పురుగు మందుల వ్యాపారారులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని, నకిలీ విత్తనాలపై నిరంతర నిఘా ఉంటుందని అన్నారు. మండల వ్యవసాయాధికారి డేవిడ్ రాజు మాట్లాడుతూ దుకాణదారులు రైతులకు విత్తనాలు, మందు బస్తాలు, పురుగుల మందులు అమ్మేటప్పుడు రైతులకు తప్పనిసరిగా ఒరిజినల్ బిల్లులు ఎవరైతే రైతు కొనుగోలు చేస్తారు వారి పేరు మీద రశీదు ఇవ్వాలని దుకాణాదారులకు సూచించారు. బిల్లులపైన రైతు సంతకం తప్పనిసరిగా తీసుకొని ప్రొడక్ట్ అమ్మాలని అన్నారు. రైతులకు ఏమి అమ్మిన ప్రొడక్ట్స్‌ల వివరాలను రిజిస్టర్‌లో పొందుపరచాలని, పిసిలో అనుమతి ఇచ్చిన ప్రొడక్ట్స్‌నే అమ్మగలరని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుకాణాదారుల యాజమానులు మట్ట శ్రీనివాస రెడ్డి, వెలిచాల రవీందర్ రావు, పొన్నాల రాములు, సిరిపురం రమేష్, వివరంనేని తిరుపతి రావు, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ తదితరులున్నారు.

## ఎస్సై వెంకటకృష్ణపై హైదరాబాద్ లోకాయుక్తలో ఫిర్యాదు


**ఎలిగేడు,ప్రభాతవార్త :**

పెద్దపల్లి జిల్లా జూలపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్సై వెంకటకృష్ణ పై హైదరాబాదులో లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు ఎలిగేడు మండలం శివపల్లె గ్రామానికి చెందిన దుద్యాల విజయ తెలిపారు. నా భర్త కీర్తిశేషులు దుగ్యాల హనుమంతరావు మొదటి భార్య కొడుకైన దుగ్యాల వెంకటరావు అనారోగ్యంతో మృతి చెందడంతో నా కూతురు సంగీత హనుమకొండ నుండి శివపల్లికి రాగా నేను నా కూతురు కలిసి చంపామని మాపై అబండాలు వేస మాపై దౌర్జన్యం చేస్తున్న సమయంలో జూలపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వెంకటకృష్ణ ప్రేక్షక పోషిస్తూ మృతుని కుటుంబానికి అండగా ఉంటూ మా బంధువులు మమ్మల్ని బూతులు తిడుతూ ఇంటిలో నుండి గెంటివేసి బెదిరించి ఆస్తి పేపర్ల మీద సంతకాలు పెడితేనే బాగుంటదని మాపై దాడి చేస్తున్న సమయంలో తన సిబ్బందితో అక్కడే ఉండి ఏమీ చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతిని బంధువులు నన్ను ఒక గదిలో బంధించి నీరు ఆహారం ఇవ్వకుండా వేధిస్తుంటే నా కూతురు సంగీత నన్ను విడిపించడానికి హైకోర్టులో డబ్ల్యూపి నెంబర్ 26567/2023 ద్వారా యేబియసు కార్బస్ పిటిషన్ వేశారు. రామగుండం కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చి విషయం వివరించగా కమిషనర్ జూలపల్లి ఎస్ఐకి ఫోన్ చేసి విజయను జూలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించాలని ఆదేశించిన పై అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా మృతుని బంధువులు నన్ను ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయానికి బలవంతంగా తరలించి పోలీసుల ఎదుటనే నాపై దాడి చేస్తూ భూమిపట్ట చేయాలని దౌర్జన్యం చేస్తుంటే ఎస్సై పట్టించుకోలేదన్నారు. నాపై దౌర్జన్యం చేసిన పట్టించుకోని సివిల్ తగాదాల్లో దూరి నన్ను మానసిక శోభకు గురిచేసిన ఎస్సై వెంకటకృష్ణ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని హైదరాబాదులోని లోకాయుక్తకు ఇచ్చిన ఫిర్యాదులో తమ బాధను తెలియజేశారు.

## సింగరేణి కార్మికులకు చాలా మేలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ గతంలో రామగుండం-మణుగూర్ రైల్వే లైన్ గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సెంట్రల్ రైల్వే మినిస్టర్ అశ్విన్ వైష్ణవ్‌కు వినతి పత్రాన్ని అందించారు. గతంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అసెంబ్లీ బరిలో ఉన్నప్పుడు రామగుండంకు ఇచ్చిన హామీ ఇది ఒక్కటే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ప్రోద్బలంతో ప్రజలకు ఇచ్చిన హామీలు కోసం కృషి చేసిన ఏకైక నాయకుడు జనక్ ప్రసాద్, ఈ రైల్వే లైన్ ద్వారా సింగరేణి కార్మికులకు చాలా మేలు జరుననున్నది. దీనిపట్ల సింగరేణి కార్మికులు జనక్ ప్రసాద్ కృషికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

-పోలింగ్ కేంద్రాల్లో నిబద్ధతతో పనిచేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు

ప్రభాతవార్త, సూర్యాపేట :



శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరగాలని ఆ దిశగా మైక్రో అబ్జర్వర్‌లు పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 27న జరిగే శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా మైక్రో అబ్జర్వర్‌లతో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్‌ల పాత్ర కీలకమని ఆ దిశగా ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ రోజున చెక్‌లిస్టు ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించుకోవాలని, అలాగే ఓటర్లు ఎక్కువగా ఎపిక్ కార్డులు వినియోగించుకునేలా చూడాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించిన 12 గుర్తింపు కార్డులు చూపి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలో 71 కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిలో 22 కేంద్రాల్లో 88 మంది ఓటర్లు ఉన్నారని అట్టి చోట రెండు జంబో బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేపట్టనున్నట్లు సూచించారు. పోలింగ్ కేంద్రాలకు 26న నియమించిన సిబ్బందితో కేంద్రాలకు వెళ్ళాల్సి ఉంటుందని, ముఖ్యంగా ఎన్నికల్లో నియమించిన అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తదుపరి మాస్టర్ ట్రైనర్‌లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు చేపట్టే విధివిధానాలు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నోడల్ అధికారి ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డీఎం బాపూజీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, మాస్టర్ ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



దేశి శిక్షణ పొందిన వ్యవసాయ డీలర్లు రైతులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయం, పశుపోషణ, సెరీకల్చర్, సాంకేతిక నైపుణ్యంపై దేశి( డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్) శిక్షణ పొందిన 40 మంది డీలర్లకు శిక్షణ సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యమని, మీరు పొందిన శిక్షణతో రైతులకు అవసరమున్న సమాచారాన్ని, సలహాలను అందజేయాలని, విత్తన, ఎరువుల వినయోగ చట్టాలపై అవగాహన పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏరువాక సైంటిస్ట్ అనిల్, ఆత్మ ఫాసిలేటర్ ఆత్మా రాములు, ఏడిఏలు పద్మావతి, వెంకటేశ్వర్లు, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

-సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా

-అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకటరావు

ప్రభాతవార్త, సూర్యాపేట :



జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, మహిళ ఓటర్లు 34176 మంది, పురుష ఓటర్లు 17321 మంది, మొత్తం 51497 మంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 16 రూట్లలో 71 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేపడుతున్నట్లు, అలాగే 19 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో బయట కూడా వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, మిగతా చోట బంబో, బగ్ సైజ్ బాక్కులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 26న పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది చేరుకుంటారని 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుందని అన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ ఏజెంట్లకు కేంద్రాలకు ముందుగా పంపాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని, అలాగే ఈ నెల 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో మద్యం షాపులు పూర్తిగా బంద్ చేయాలని, సభలు, సమావేశాలు, ప్రచారాలు నిలిపివేయాలని తెలిపారు. ఎన్నికల రోజున జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. పోలింగ్ అనంతరం కలెక్టరేట్ రిసెప్షన్ సెంటర్‌లో అందజేయడం తదుపరి కౌంటింగ్ నిమిత్తం నల్గొండ, దుప్పలాపల్లి ఎఫ్‌సీఐలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్‌లు సీ.హెచ్.ప్రియాంక, బీ.ఎస్.లత, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఎన్నికల పర్యవేక్షకుడు శ్రీనివాసరాజు, తహసిల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి టీ.కరుణాకర్‌రెడ్డి, బీజేపీ నుండి అబిడ్, బీఆర్‌ఎస్ నుంచి సత్యనారాయణ, సీపీయం నుంచి కోటా గోపి, బీఎస్పీ నుంచి స్టాలిన్, వైసీపీ నుంచి డీ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ నూతన ఎంపిపిగా గండికోట రాజమణి హరికృష్ణ

### తిరుగండ్లపల్లితో కలిపి ఏడుగురు ఎంపిటిసి సభ్యుల మద్దతు

### మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపిపి ప్రమాణ స్వీకారం

### మర్రిగూడ ఎంపిపి ఎన్నికల అధికారి , జెడ్పీ డిప్యూటి సీఈవో బి.శ్రీనివాసరావు



**మర్రిగూడ,24మే,ప్రభాతవార్త:**మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మర్రిగూడ ఎంపిపి ఎన్నికల అధికారి ,నల్లగొండ జెడ్పీ డిప్యూటి సీఈవో బి.శ్రీనివాసరావు ఎంపిపి ఎన్నికను నిర్వహించారు.మండలంలో మొత్తం 11 మంది ఎంపిటిసి సభ్యులు ఉన్నారు. నూతన ఎంపిపి ఎన్నికకు 6మంది ఎంపిటిసి సభ్యుల కోరం అవసరం ఉంది.ఎంపిపి ఎన్నికకు 7గురు ఎంపిటిసిలు హాజరయ్యారు. తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ, శివన్నగూడెం ఎంపిటిసి దాసరి మమత గోపాల్, రాంరెడ్డిపల్లి ఎంపిటిసి వెన్నమనేని శోభ రవీందర్‌రావు,దామెర భీమనపల్లి ఎంపిటిసి చిలువేరు విష్ణు,అంతంపేట ఎంపిటిసి నేనావత్ బంతిలాల్ నాయక్, లెంకలపల్లి ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, కుదాభక్షుపల్లి ఎంపిటిసి తుమ్మల వరప్రసాద్‌లు హాజరయ్యారు. నూతన ఎంపిపిగా గండికోట రాజమణి హరికృష్ణను అంతంపేట ఎంపిటిసి నేనావత్ బంతిలాల్ నాయక్ ప్రతిపాదించగా, దామెర భీమనపల్లి ఎంపిటిసి చిలువేరు విష్ణు బలపరిచారు.6మంది ఎంపిటిసి సభ్యుల మద్దతుతో గండికోట రాజమణి హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ,కోఆప్షన్ మెంబర్ ఎండి యాకూబ్, నలుగురు ఎంపిటిసిలు మర్రిగూడ ఎంపిటిసి కట్కూరి వెంకటేష్‌గౌడ్, వట్టిపల్లి ఎంపిటిసి మెండు వెూహాన్‌రెడ్డి,యంరగడ్ల ఎంపిటిసి దంటు జ్యోతి జగదీశ్వర్,నామవ్వరం ఎంపటిసి ఊరిపక్క సరితా నాగేష్ లు గైర్హాజరయ్యారు. అనంతరం జెడ్పీ డిప్యూటి సిఈవో బి.శ్రీనివాసరావు,ఎంపిడివో జిసి మున్నయ్య నూతన ఎంపిపి గండికోట రాజమణిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. జులై 3వ తేదీ వరకు ఎంపిపి పదవి కాలం ఉన్నట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. నాడు కాంగ్రెస్ ఎంపిపిగా బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి పార్టీ మారుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో సామాజిక వర్గంగా ఎంపిపిగా ఎన్నుకోబడ్డారు. టిఆర్‌ఎస్ అధికార పార్టీలోకి మారడంతో కాంగ్రెస్ పార్టీ సభ్యుల బలం తగ్గింది.అయితే కూడా ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాసాన్ని పునాదిరాళ్లు వేసి కొనసాగించిన తీరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట ఒక సంవత్సరం పాటు కృషి చేసిన ఫలితం కూడా చివరకు టిఆర్‌ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడం కండువా కప్పుకొని మునుగోడు ఎమ్మెల్యే అండదండలతో ల సమస్యలను పట్టించుకోని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి రైతుల పట్ల కపట ప్రేమ వలకబోస్తున్నాడని ఎద్దేవ చేశారు.





## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- ఎస్ఐ గోపాల్‌రావు

నిడమనూరు, మే 24, ప్రభాతవార్తః క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో కబడ్డీ కోర్టు గ్రౌండ్‌ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ఉచిత శిక్షణను గ్రామంలోని విద్యార్థులు, పెద్దలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ఉపాధికి క్రీడలు తోడ్పడుతాయన్నారు. స్టడీతో పాటు ప్రతి విద్యార్థులు క్రీడలను అలవర్చుకోవాలని అయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ అంకయ్య, కబడ్డీ కోచ్ ఎండి సయ్యద్, గ్రాండ్ కమిటీ మెంబర్స్ చాపల వెంకట్‌రెడ్డి, పోలె యాదగిరి, పెదమాం రాజు, బొల్లం రవి, సీనియర్ కబడ్డీ ప్లేయర్ బిజిలి అశోక్, శేషరాజు దాసు, ఉన్నం ఈశ్వర్, వెంపటి శంకర్, ఉన్నం శంకర్, కరుణాకర్, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మేడిపల్లి మండలం గోవిందారం గ్రామానికి చెందిన పోతరాజు రాములు (50) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. రాములు ద్విచక్ర వాహనంపై చందుర్తికి వస్తుండగా, దుర్గమ్మ ఆలయ సమీపంలో రోడ్డుపైన ధాన్యం రాసులు ఉండటంతో వాహనం అదుపు తప్పి కింద పడడటంతో తలకు గాయాలు అయ్యాయి. గాయపడ్డ రాములును ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు.

## పూజారిపై చర్యలు తీసుకోవాలి



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు కానుకగా ఇచ్చిన కోడెను మాయం చేసిన పూజారిపై చర్యలు తీసుకోవాలని నర్సింగాపూర్ నాయకులు శుక్రవారం దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆలయ పూజారి, ఒగ్గ కళాకారులు కలిసి ఆలయ కోడెను ఇతరులకు విక్రయించారని, ఈసంఘటనపై విచారణ నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నక్క గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు కాసారపు శ్రీనివాస్, పెరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, ఇల్లంతకుంట గణేష్, కొత్త ఎల్లారెడ్డి, సంపూనూరి దశరథం తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ నబీషా అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యం చెప్పారు. జడ్పిటిసి వెంట కాంగ్రెస్ నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, లింగంపల్లి బాబు, గడ్డం అనిల్ తదితరులున్నారు.

## సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్‌ను కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని సిఎంపిఎఫ్ రీజనల్ కార్యాలయంలో సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ హరి పచౌరిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శుక్రవారం కలిశారు. సిఎంపిఎఫ్ క్లెమ్స్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఈ సందర్భంగా చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా డిజిటలైజేషన్ పేరుతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులను క్లెమ్స్ విషయంలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గత కొన్ని నెలలుగా ఒక అడ్వాన్స్ క్లెమ్ కూడా చేయలేదని వారిపై మండిపడ్డారు. దీనిపై సింగరేణి అధికారులతో కూడా ఫోన్‌లో మాట్లాడి సింగరేణి సిఎంపిఎఫ్ సమన్వయంతో పని చేసి వెంటనే క్లెమ్స్ ప్రక్రియను, పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్ చేసి, కార్మికులకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు.

## కన్నులపండువగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం





గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కొత్తపల్లి శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా కన్నులపండువగా సాగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం నుండి భయల్దేరిన స్వామివారిని రథోత్సవంపై పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్దలతో స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి రథోత్సవంలో పాల్గొనే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ నాగపురి శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు దేవాలయ కమిటి సభ్యులు గ్రామస్తులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. రథోత్సవం పురస్కరించుకుని గ్రామంలో జాతర సందడి నెలకొనివుంది.

## ప్రేమేందర్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రేమేందర్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప కోరారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని జనగామ నియోజకవర్గం మండలాల్లో బేజాడి బీరప్ప విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత ఆదర్శ భావాలు కలిగిన వ్యక్తి విద్యావంతులు, నిజాయితీ పరులు నమ్మిన సిద్ధాంతంకోసం జీవితాన్ని త్యాగంచేసిన విలక్షణ రాజకీయనాయకుడు ప్రేమేందర్‌రెడ్డి పట్టభద్రులు ఆశీర్వదించాలని కోరారు. రాజకీయాల్లో చెడు వ్యక్తులు, స్వార్థపరులు మోసగాళ్లు ఉంటే మాత్రం మొత్తం సమాజమే చెడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి నిజాయితీ పరులు, ప్రజాసేవపట్ల అంకితభావం గల సీనియర్‌రాజకీయ నాయకుడు పెద్దలసభలో ఉండాలని అన్నారు. అందరికి సుపరిచితులు నలభై ఏళ్లుగా రాజకీయాల్లో క్రియాశీలంగా ఉండి పోటీపడుతున్న అభ్యర్థుల్లో అన్ని సమస్యలపై అవగాహన ఉన్న ఏకైక వ్యక్తి ప్రేమేందర్‌రెడ్డి మాత్రమే అన్నారు. జనగామ జిల్లాలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని, టీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు యువతను మోసం చేశాయని, జిల్లాకేంద్రంలో స్టడీ సర్కిల్ పెట్టలేని దౌర్భాగ్యపు పాలన ఈరెండుపార్టీలదన్నారు. జీవో నెంబర్ 46, జీవో 317మీద మాట మార్చింది నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, మేనిఫెస్టోలో పెట్టినట్లు జాబ్ క్యాలెండర్ పత్తాలేదని, ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ఊసే లేదని, కాబట్టి విజ్ఞులైన పట్టభద్ర సోదరులు ఆలోచించి విలువైన ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 1పై గల గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఒక మంచి ఆదర్శ భావాలుగల నిజాయితీ నాయకుడిని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు పెండెం నాగేష్, కురిల్లా వెంకన్న పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## గోశాలను తనిఖీ చేసిన ఇన్‌ఛార్జి ఈవో



వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం కల్యాణ కట్ట గోశాలను ఆలయ ఇన్‌ఛార్జి ఈవో రామకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండరాదని ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు. ఆయన వెంట ఏఈవోలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రతాప నవీన్ కుమార్, గోశాల పర్యవేక్షకులు గుండు నరసింహ మూర్తి, సిసి ఎడ్ల శివసాయి ఉన్నారు.

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో సిద్దం వేణు

ఇల్లంతకుంట, మే 24, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న వరంగల్ నల్లగొండ ఖమ్మం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో ఇల్లంతకకుంట జడ్పిటీసి సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన రాకేష్‌కి ఓటు వేయాలని హసన్పర్తి మండలంలోని మడిపల్లి జయగిరి అనంతసాగర్ తదితర గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. తమ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా గ్రాడ్యుయేట్ ఓటర్లను జడ్పిటిసి సిద్దం వేణు కోరారు.



## నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలతో నిలిచిపోయిన మానేరు ఇసుక రవాణ

చెక్‌డ్యాంల పేరుతో విచ్చలవిడిగా ఇసుక క్వారీలకు అనుమతి

కోట్లాది టన్నుల ఇసుకను కొల్లగొట్టారు



మంథని - ప్రభాతవార్త

గత ప్రభుత్వం మానేరు నదిపైన చెక్‌డ్యాంల నిర్మాణం పేరుతో డిసిల్ట్రేషన్ పేర ఇసుక క్వారీలకు విచ్చలవిడిగా ఏలాంటి నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇవ్వటంతో ఈ ప్రాంతం నుండి కోట్లాది టన్నుల ఇసుకను కొల్లగొట్టారు. పెద్దపల్లి జిల్లాలోని మానేరు నదిపైన పదుల సంఖ్యలో ఇసుకక్వారీలు ఉండగా వాటిలో ఎక్కువగా మంథని మండలంలోనే ఉన్నాయి. ఈ ఇసుక లారీలతో రోడ్లు ధ్వంసం కావటంతో పాటు అనేక మంది అమాయకులు ఇసుక లారీల కింద పడి మరణించారు. ఇసుక క్వారీల నుండి సంవత్సరం పొడవునా ఇసుకను రవాణా చేసేవిధంగా క్వారీల నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇసుక క్వారీల్లో నుండి జెసిబిల ద్వార ఇసుకను తీరం వెంబడి కోట్లాది టన్నుల ఇసుక గుట్టలను నిల్వ చేసుకుని అక్కడి నుండి ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా తరలించే వారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా వే బిలులు లేకుండా ఇష్టారీతిలో ఇసుకను తరలించారు. దీనిపైన పలువురు సామాజిక వేత్తలు న్యాయవాదులు న్యాయస్థానాలకు సైతం వెళ్లారు. ఎన్నిసార్లు కోర్టులనుండి మానేరు నుండి ఇసుకను తరలించవద్దని ఆదేశాలు ఇచ్చినను వాటిని అధికారులు పట్టించుకోక పోవటంతో ఇసుక తరలింపు ను ఆపలేకపోయారు. ఇదే క్రమంలో హైదరాబాద్‌కు చెందిన హౌరా లా ఫర్మ్ కు చెందినన్యాయవాది కరణం రాజేష్ చైన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేయగా గ్రీన్ ట్రిబ్యునల్ మానేరు ఇసుక క్వారీలపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. అదేవిధంగా అనుమతులు ఇచ్చిన నీటిపారుదల శాఖ, మైనింగ్ శాఖలకు రూ.25కోట్లు జరిమాన విధించటంతో పాటు ఇసుక క్వారీలను నిలిపి వేయాలని ఆదేశించింది. అదేవిధంగా 27 ప్రభుత్వ శాఖలను ప్రతివాదులుగా చేరుస్తూ నోటీసులు జారీ చేసింది. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ,పోలీసు, మైనింగ్ అధికారులు మానేరు నుండి ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకున్నారు. దీనితో పాటు ఇసుక లారీలను తనిఖీలు చేస్తు మానేరు ఇసుక తరలించే లారీలను సీజ్ చేస్తున్నారు. కేవలం గోదావరి నదిపైన అనుమతులు ఉన్న ఇసుక క్వారీల నుండి వచ్చే లారీలను మాత్రమే వదిలిపెడుతున్నారు. గత రెండు రోజుల నుండి ఇసుక లారీలపైన రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించటంతో గ్రామాల్లో ఇసుక లారీల బెడద తప్పింది. ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్నారు. ఎన్‌జీటి ఉత్తర్వులను అధికారులు కచ్చితంగా పాటిస్తారో లేదా గతంలో లాగా చూసిచూడనట్లు ఉంటారో వేచి చూడాలి.

### గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను అమలు చేయటం అభినందనీయం

న్యాయవాది ఇనుముల సతీష్



మానేరు నదిపైన గత ప్రభుత్వం ఇసుక క్వారీలకు అనుమతులు ఇవ్వగా దానిని చైన్నై గ్రీన్‌ట్రిబ్యునల్ నిలిపి వేయటంతోపాటు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వశాఖలకు రూ.25కోట్లు జరిమాన విధించటం అదేవిధంగా ఎన్‌జిటి ఆదేశాలను అధికారులు అమలు చేయటం డిసిసి అధికార ప్రతినిధి న్యాయవాది ఇనుముల సతీష్ అభినందించారు. గతంలో ఇదే ఎన్ జ్ టి ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు పటి ్ంచుకోకపోవటంతో యధావిధిగా ఇసుక లారీలు ఇసుకను తరలించాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మారటంతో అధికారుల్లో కూడ మార్పు వచ్చిందని ఆయన అన్నారు. ఎన్జీటి ఉత్తర్వులతో గ్రామాల్లో ప్రశాంత వాతావర్ణం ఏర్పడిందని లారీల చప్పుల్లు, సౌండ్స్‌తో పాటు ప్రమాదాలు కూడ తగ్గిపోయాయని అన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులపైన ప్రభుత్వ అధికారులు నిక్కచ్చిగా ఉండాలని ఆయన అన్నారు.

# మంథని వార్త



## విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్

శుక్రవారంపేటలో రైతులకు అవగాహన



ముత్తారం, ప్రభాతవార్త.

వానాకాలంలో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ రైతులకు సూచించారు. ముత్తారం మండలం శుక్రవారంపేట గ్రామంలో రైతులకు శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్ తీసుకొని, పంట కాలం ముగిసే వరకు భద్ర పరుచుకోవాలని సూచించారు. బిల్‌పై విత్తన లాట్ నెంబర్, గడువు కాలంను సరి చూసుకోవాలని తెలిపారు. వరి రైతులు తప్పనిసరిగా పచ్చి రొట్టె విత్తనాలైన జీలుగ వేయాలని, తద్వారా భూసారం పెంచుకోవాలని సూచించారు. వరి పంట కోత తర్వాత, వరిలో కొయ్య కాళ్లను కాల్చకుండా నీరు వేసి, 3 బస్తాలు ఎస్ఎస్‌పి వేస్తే వరి కొయ్య కాళ్లు మురిగి, భూసారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హారిక, రైతులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

రూరల్ సిఐ శ్రీనివాస్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో విత్తన డీలర్లు డిమాండ్ ఉన్న విత్తనాలను బ్లాక్ చేసి విక్రయాలు చేస్తే పిడి యాక్ట్ కేస్ నమోదు చేయడం జరుగుతుందని రూరల్ సిఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక ఆవరణలో ఎరువులు విత్తనాల డీలర్లకు అవగాహన సమావేశం బోయినిపల్లి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రూరల్ సిఐ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం అవసరమైన విత్తనాల కొనుగోలుకు రైతులు వచ్చే క్రమంలో కృత్రిమ విత్తనాల కొరత సృష్టించి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే అనుమతులు లేని విత్తనాలు, పురుగుమందులను విక్రయించరాదని, ప్రతి రైతుకు విక్రయించిన వస్తువుకు తప్పనిసరిగా రసీద్ ఇవ్వాలని, ప్రతిరోజు తప్పనిసరిగా విత్తనాల వివరాలను స్టాక్ బోర్డు నందు పొందుపరచాలని, ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి పర్యవేక్షణ జరుగుతుందని, ఆ తరుణంలో ఎలాంటి తప్పు చేసిన పిడి యాక్ట్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడతాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రణీత, ఏఈవో శ్రీదేవి, అనూష, రవళి, సాహితి, డీలర్లు పాల్గొన్నారు.



## మల్యాల ఎంపిపిగా ఎన్నికైనా రవళి

మల్యాల, ప్రభాత వార్త:



ఖాళీగా ఉన్న మల్యాల ఎంపిపి స్థానంలో శుక్రవారం ఎంపిపి ఎన్నికను జగిత్యాల ఆర్‌డివో ఏర్పాటు చేయగా ఇటీవల బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన మల్యాల ఎంపిటిసి ఆగంతం రవళి ఎంపిపిగా ఎన్నికయ్యారు. ఉదయం 11 గంటలకు ఎంపిపి సమావేశ మందిరంలో ఎన్నిక నిర్వహించగా మండలంలో 14 మంది ఎంపిటిసిలకు గాను ఎనిమిది మంది హాజరు కాగా ఎంపిపి పదవికై రవళి మాత్రమే నామినేషన్ దాఖలు చేయగా మిగిలిన వారంతా మద్దతు తెలుపగా రవళి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జగిత్యాల ఆర్‌డివో ప్రకటించారు. అనంతరం ఎంపిపిగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు రవళిని అభినందించారు.

## అధికారిక అనుమతులు లేకుండా మట్టి తొలగించరాదు

పాలకుర్తి, ప్రభాత వార్త:

వాణిజ్య అవసరాల కొరకు ఎవరు కూడా ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా చెరువుల్లో నుండి మట్టి తీయరాదని మండల ఇరిగేషన్ ఏఈ రూప్సీ రాణి పేర్కొన్నారు. ఆమె శుక్రవారం ఈసాల తక్కల్లపల్లి, పాలకుర్తి గ్రామాల్లో పర్యటించి చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న వారిని ఉద్దేశించి ఆమె ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుల్లో నుండి మట్టి తీయరాదని పేర్కొన్నారు. అధికారికంగా అనుమతులు తీసుకున్న తర్వాతనే వాణిజ్య అవసరాల కొరకు మట్టి తీయాల్సి ఉంటుందని, అంతేతప్ప అక్రమంగా మట్టి తొలగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు. ఉపాధీ కూలీలు కూడా మట్టి తీయాలనుకుంటే స్పెషల్ ఆఫీసర్ల ద్వారా తమకు దరఖాస్తు చేసుకుంటే సాధ్యాసాధ్యాలను పరిశీలించి మట్టి తొలగించేందుకు అవకాశం ఇస్తామని వివరించారు.

## ఘనంగా ఓదెల లో రేణుక ఎల్లమ్మ జోగు



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఓదెల గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు జోగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పచిమట్ల శ్రీనివాస్ గౌడ్, రేణుక ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ అయిలు స్వామి గౌడ్ తో కలిసి రేణుక ఎల్లమ్మ తల్లి జోగు తో ఇంటింటికి ఎల్లమ్మ తల్లి దర్శనం కార్యక్రమంలో గౌడ సంఘం కమిటి సభ్యులు ఒజ్జల శంకరయ్య, మార్క సదానందం, మాచర్ల కొమురయ్య, మార్క సతీష్ గౌడ్, బండారి కుమార్, శ్రీపతి శ్రీనివాస్, చింతల వరపరం, బుసారపు కనుకయ్య, గౌడ సంఘం సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోళ్లపై అవగాహన సమావేశాలు

పాలకుర్తి, ప్రభాత వార్త:

విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వ్యవసాయ శాఖ అధికారులు శనివారం పలు గ్రామాల్లో రైతులకు అవగాహన సమావేశాలు నిర్వహించనున్నారు. కల్తీ విత్తనాల అమ్మకాలను నిరోధించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రయత్నాలు చేపట్టారు. పోలీసులతో కలిసి ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడంతో పాటు రైతులకు మరింత అండగా నిలబడేందుకు అవగాహన సమావేశాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే శనివారం మండలంలోని ఎలకలపల్లి, గుంటూరు పల్లిలో ఏఈవో శశిధర్, ఈసాల తక్కలపల్లిలో యోజన అవగాహన సమావేశాలు నిర్వహించనున్నారు.

# చింతగూడెం వాసికి డాక్టరేట్

**హాలియా, మే 24, ప్రభాతవార్త:**

అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన మీసాల ఉదయ్‌కుమార్ తండ్రి రామచంద్రయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. 2017లో యూజీసీ నెట్ ద్వారా దేశంలోని ఉత్తమ ర్యాంక్‌తో జూనియర్ రీసెర్చ్‌ఫెలోషిప్ (జేఆర్‌ఎఫ్)కు ఎన్నికై పరిశోధనను ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు పర్యవేక్షణలో పెద్దింటి అశోక్‌కుమార్ నవలలు సమగ్ర పరిశీలన అంశంపై పరిశోధన చేశారు. తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. డాక్టరేట్‌కు ఎంపికైన ఉదయ్‌కుమార్ 2018లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ ఎంపిక పరీక్షల్లో ఉద్యోగం సాధించి, ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాయ్స్)హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా తెలుగు భాష



ఉపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్నారు. కాగా డాక్టరేట్ సాధించిన ఉదయ్‌కుమార్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రవీందర్, శాతవాహన విశ్వ విద్యాలయం ఉపకులపతి, ఆచార్య సంకసాల మల్లేశం, మామ మల్లెల నర్సింగ్‌రావు ఆశీర్వదించారు. వీరితో పాటుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య ఎం. గోనానాయక్, రిటైర్డ్ ఓయూ ఓఎన్‌డీ క్రిష్టారావు, ఓయూ తెలుగు డీఈపీటీ ప్రొఫెసర్ ఆచార్య సూర్యధనుంజయ్, ఓయూ కన్నడ డీఈపీటీ ప్రొఫెసర్ లింగప్ప, సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి, ఆర్‌సీవో, ప్రిన్సిపాల్, ఇతరులు అభినందనలు తెలిపారు.

# ఏపూర్ జెడ్పి పాఠశాలలో వంట సామాగ్రి చోరీ

**వంటగదిలో తాగిపడేసిన ఖాళీ బీరుసీసాలు**

**సుమారు రూ. 50వేలు విలువైన వంట సామాగ్రి చోరీ**





**చిట్యాల రూరల్, మే24, ప్రభాతవార్త:** చిట్యాల మండల ఏపూర్ గ్రామశివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ పాఠశాలలో పాఠ్య పుస్తకాలను భద్రపరిచేందుకుగాను ప్రధానోపాధ్యాయులు చింత సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చారు. పాఠశాలలోని వంటగదికి వేసిన తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించి, వెంటనే లోపలికి వెళ్ళి చూడగా ఖాళీ బీరు సీసాలతో దర్శనమిచ్చాయి. అలాగే ఆ వంట గదిలోని సుమారుగా యాభై వేల రూపాయల విలువైన వంట సామాగ్రి కనిపించకపోవడంతో చోరీ జరిగిందని గుర్తించారు. వెంటనే హెచ్‌ఎం ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లకు సమాచారం అందించగా ఆయన హుటాహుటిన పాఠశాలకు వచ్చి పరిశీలించారు. ఈ ఘటనపై వారు చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# బిజెపి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం

**గుర్రంపోడ్, మే 24, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని గుర్రంపోడ్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్టి మోర్చా చీఫ్, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కళ్యాణ్ నాయక్ ప్రచారం నిర్వహించారు. గుర్రంపోడ్ మండల పరిధిలో ఉన్న ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఆసుపత్రి కరెంట్ ఆఫీస్‌లలో ఉన్న ఉద్యోగులను కలిసి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఓటు వేయాలని కోరారు. అనంతరం మీడియా మిత్రులతో ప్రెస్‌మీట్ నిర్వహించిన కళ్యాణ్ నాయక్ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మామిడి



వినోద్ కుమార్, ముసుగు పృథ్వీ, బొంగరాల ప్రశాంత్, లాలుగౌడ్, వినోద్‌రెడ్డి, మదనబోయిన సత్యనారాయణ, రఘు వెంకటాపురం శ్రీను, జగపతి, బొద్దుపల్లి సత్యనారాయణ, వెంకటేష్, మణి, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎన్ఓను వెంటనే సస్పెండ్ చేయాలి

**చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త**



చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులను, ఇతర సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించి వారి విధులకు ఆటంకం కలిగిస్తున్న ఎఫ్ఎన్ఓ సావిత్రిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సావిత్రిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ సిహెచ్‌సి ముందు ధర్నా నిర్వహించారు. వెంటనే స్పందించిన ఆర్ఎంఒ రాజగోపాల్ ధర్నా స్థలానికి చేరుకుని సావిత్రిని ఆలేరు ఆస్పత్రికి డిప్యూటేషన్‌పై బదిలీ చేసినట్లు ఆర్డర్ కాపీని చూపించడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు పిల్లి శంకర్, కార్మికులు ధనమ్మ, భారతమ్మ, కవిత, నాగమణి, రజిని, మహేశ్వరీ, మమత, సత్తమ్మ, నాగమణి, స్వప్న, శంకరమ్మ, శైలజ తదితరులున్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసిన పోలీసులు

**నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త**



అక్రమ ఇసుక రవాణాపై దృష్టి పెట్టిన నార్కట్‌పల్లి పోలీసులు ఆ దిశగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారి పై గట్టి నిఘా పెట్టింది. నమ్మదగినటువంటి సమాచారం మేరకు అక్రమంగా అమ్మనబోలు నుండి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక ఎస్సై అంతిరెడ్డి ఆధ్వర్యంలో పోలసులు మాటు వేసి పట్టుకున్నారు. పల్లెపహాడ్ క్రాస్ రోడ్డు వద్ద దొంగతనంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్నుపట్టుబడి చేసి స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం బిజెపి ప్రచారం

**చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 17,18 వార్డుల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కడవేరు పాండు, కంచర్ల వెంకట్‌రెడ్డి, వంగాల రమాకాంత్, బింగి వంశీనాథ్, పస్తం వెంకటేశం, పివాడ ప్రేమ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

# ముగిసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు



హాలియా, మే 24, ప్రభాతవార్త: హాలియా శ్రీస్వయం భూ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉదయం మహా పూర్ణాహుతి, నవకళశ అభిషేకం, చక్రస్నానం, సాయంత్రం పుష్పయాగం నిర్వహించారు. భక్తులు వేంకటేశ్వరస్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడకు చెందిన ప్రముఖ న్యావాది యడవల్లి కొండల్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దేవాలయం అభివృద్ధికి రూ. 50 వేల విరాళం అందించారు. కార్యక్రమంలో నామాని సుధాకర్, రావుల వెంకటేశ్వర్లుగౌడ్, భాగ్య, సరస్వతి, చంద్రకళ, కృష్ణవేణి, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించి.. బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పండి

**-అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి**



**అనంతగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గోండ్రియాల, లక్కవరం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల సీనియర్ నాయకులు దేగ కొండయ్య, గ్రామ కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు పాటించవలసిన జాగ్రత్తలు

**మునగాల ప్రభాతవార్త:** విత్తనాల కొనుగోలులో రైతులు పాటించవలసిన జాగ్రత్తలలో భాగంగా గణపవరం తిమ్మారెడ్డి గూడెం గ్రామాల్లో రైతులు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌కే.ముస్తఫా అవగాహన సదస్సు నిర్వహించారు. దానిలో భాగంగా రైతులకు ఈ కింది సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. లైసెన్సు కలిగిన విత్తన డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకోవాలి. విత్తనాలు ఉన్న సంచులు సరైన పాకింగ్, సీలు, లేబుల్ ధృవీకరణ పత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయాలి. విత్తన సంచులపై విత్తనరకం, లాట్ నంబర్, గడువు తేది తదితర



వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకొన్న తరువాత మాత్రమే కొనుగోలు చేసుకోవాలి విత్తనాన్ని కొనుగోలు చేసిన తర్వాత డీలర్ నుండి బిల్లుపై(రశీదు) సంతకం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కోటిరెడ్డి, గోవింద రెడ్డి, శంబిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుపై సంపూర్ణ అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సంపూర్ణ అవగాహన కల్పించాలని,సంక్షేమ పథకాల అమలును ప్రత్యక్షంగా పరిశీలించడంతో మంచి పని అనుభవం వస్తుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లాకు 27 మంది సెంట్రల్ సెక్రెటేరియట్ చెందిన ఏఎస్ఓలు పర్యాటన ముగింపు సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.వివిధ శాఖలకు ఏఎస్ఓలు ఐదురోజులు జిల్లాలోని గ్రామాలలో ఏమి పరిశీలించారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలును పరిశీలించడంతో సంపూర్ణ అవగాహన వస్తుందని వివరించారు. విధి నిర్వహణలో ఈ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్కృతిక సంప్రదాయలలో ఇక్కడి పండుగలు పూజలు జీవన శైలి శిక్షణకు వచ్చిన వారందరికి మధురానుభూతిగా నిలిచిపోతుందని అన్నారు.శిక్షణకు వచ్చిన వారు తంగళపల్లి మండలం రామన్నపల్లి ముస్తాబాద్ మండలం నామాపూర్



ఎల్లారెడ్డిపేట గ్రామాలలో ఉపాధి హామి పనులు వైకుంఠదామాలు ప్రైమరి హెల్త్ సెంటర్ అంగన్‌వాడి ఎగువమానేరు వివిధ పంటల సాగు తీరును నేరుగా పరిశీలించారని జడ్పీ సీఈవో ఉమారాణి, తెలిపారు.

# చిన్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ కుటుంబ భవిష్యత్‌ను రోడ్డు పాలు చేస్తుంది

**- ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలి**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** చిన్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ కుటుంబ భవిష్యత్‌ను రోడ్డు పాలు చేస్తుందని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో, అధికారుల వద్ద డ్రైవింగ్ విధులు నిర్వహిస్తున్న 50 మంది సిబ్బందికి రామగుండం కమిషనరేట్‌లో డ్రైవర్స్‌కి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వచ్చి పలు సూచనలు, సలహాలు, జాగ్రత్తలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని, వాహన డ్రైవర్లకు ఆదేశించారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్‌లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ చూడాలని అన్నారు. వవాహనంలో కూర్చొని ప్రయాణించేటప్పుడు అలర్టుగా ఉండి, పరిసరాలను నిశితంగా గమనిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. డ్రైవర్లు విశ్రాంతి సమయంలో విశ్రాంతి తీసుకోకుండా అనవసరంగా సమయం వృథా చేసుకొని వాహనం నడుపు సమయంలో ఇబ్బందిగా వాహనం నడపకూడదని అన్నారు. ఎలాంటి ఆనందమైన విషయం ఐనా, సంతోషకరవిషయమైనా, బాధాకరమైన లేదా ఎలాంటి సమస్య ఉన్న వాహనం ఎక్కే వరకే ఉంచాలని, ఒక్కసారి డ్రైవింగ్ సీట్‌లో కూర్చున్నాక పూర్తి స్థాయిలో దృష్టి డ్రైవింగ్ పైనే ఉంచాలని, లేకపోతే ఏదో ఆలోచనలో ఉండి వాహనం ప్రమాదానికి గురయ్యే అవకాశాలుంటాయని అన్నారు. ఏదైనా ఆరోగ్య, కుటుంబ సమస్యలున్నప్పుడు అధికారులకు తెలియజేయాలని, మీ స్థానంలో వేరొక డ్రైవర్‌ను పంపడం జరుగుతుందని, చెప్పకుండా డ్రైవింగ్ కష్టపడుతూ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచి ఏసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ ఎంటిఓ మధు, ఆర్ఐ మల్లేశం, శ్రీనివాస్, రామగుండం ఎంవిఐ మధు, ఆర్ఎస్ఐలు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

**- ఏసిపి శ్రీనివాస్ జీ హెచ్చరిక**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న ఈ తొలి దినాలలో రైతుల బలహీనతలను ఆసరాగా తీసుకొని నకిలీ పత్తి విత్తనాలు విక్రయించేందుకు కొంత మంది దళారులు మహారాష్ట్ర, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల నుండి దిగుమతి చేసుకొని హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిని గుర్తించడం జరిగిందని, ఒక్క పత్తి గింజ విక్రయించిన చట్టపరంగా చర్యలు తప్పవని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ శుక్రవారం హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, కమలాపూర్, శంకరపట్నం మండల పరిధిలో నకిలీ విత్తనాల విక్రయాలపై గ్రామ గ్రామాన డేగ కన్ను మోపినట్లు శ్రీనివాస్ జీ పేర్కొన్నారు. కొంత మంది దళారులు గతంలో మాదిరిగా హుజురాబాద్, జమ్మికుంట వ్యాపారాల కేంద్రాలను అడ్డాగా చేసుకొని బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలు విక్రయించి సొమ్ము చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తమ పరిశీలనలలో ఉన్నట్లు ఏసిపి పేర్కొన్నారు. రైతులు ఎక్కడ కూడా మోసపోకుండా వ్యవసాయశాఖ అధికారులు, అనుభవజ్ఞులైన రైతులు సూచించిన మేలు రకమైన పత్తి, వరి, మిర్చి పంటల విత్తనాలను ఎంచుకోని నాటుకోవాలని ఏసిపి శ్రీనివాస్ జీ రైతులకు విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసులు, ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు రైతుల సంక్షేమం కొరకు ఎక్కడ కూడా మోసపోకుండా శ్రమిస్తున్నారని అన్నారు. విత్తనాలు మార్కెట్ లో కొనుగోలు చేస్తున్నప్పుడు సంబంధిత షాపు యజమాని నుండి రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని శ్రీనివాస్ జీ విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా తక్కువ ధరలకు వస్తున్నాయని రైతులు దళారుల మాటలను నమ్మి ఆశపడి నకిలీ విత్తనాలను కొనుగోలు చేస్తే ఆ తర్వాత నష్టపోతారని ఏసిపి స్పష్టం చేశారు. రైతుకు ఎక్కడ



కూడా నష్టం వాటిల్లకుండా ఉండాలంటే నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ శాఖ ఆమోదించిన విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. ఎవరైనా, ఎక్కడైనా నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని రైతులకు సమాచారం అందితే సంబంధిత పోలీస్ స్టేషన్ కు, ఆ గ్రామ పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మధ్య దళారులు రైతులను విత్తనాల విక్రయాలలో బోల్తా కొట్టించడానికి వారు చెప్పే మాటలను నమ్మవద్దని, ఎవరైనా, ఎక్కడైనా నకిలీ విత్తనాలు సంబంధిత ఫర్టిలైజర్ షాపులలో గాని, వేరే ఇతరత్రా ప్రాంతాలలో గానీ అమ్మకాలు జరిపినట్లు రైతుల దృష్టికి వస్తే పోలీసులను సంప్రదించాలని శ్రీనివాస్ జీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహారాష్ట్ర, ఆదిలాబాద్ ప్రాంతం నుండి హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట ప్రాంతాలకు నకిలీ విత్తనాలు బెదద పొంచి ఉన్నట్లు, ఇప్పటికే సమాచారం సేకరించినట్లు ఏసిపి తెలిపారు. సంబంధిత ఎరువుల దుకాణాలలో విత్తనాలు విక్రయించే యజమానులు అవి నకిలీ విత్తనాలు అని రుజువు అయితే ఆ దుకాణం లైసెన్స్ తో పాటు యజమానిని కటకటాల పాలు చేస్తామని ఏసిపి హెచ్చరించారు. రైతులు మోసపోకుండా వివరించే శాస్త్రీయమైన కోణంలో ఏసిపి తో పాటు పోలీస్ అధికారులు వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్ జీ తో పాటు హుజురాబాద్ పట్టణ సిఐ బొల్లం రమేష్, హుజురాబాద్ రూరల్ సిఐ వెంకట్, జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, రూరల్ సిఐ కిషోర్ తో పాటు 5 మండలాల ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు మొదటి రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, అరబిక్ బాషా పరీక్షలు జరిగాయని, ఉదయం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు (1063) మంది హాజరు కావాల్సి ఉండగా, 993 మందిహాజరు కాగా, 70 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, అలాగే మధ్యాహ్నం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షకు 468 మంది హాజరు కావాల్సి ఉండగా, 436 మంది హాజరు కాగా, 32 మంది గైర్హాజరు అయ్యారని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలపై ఆయన ఆసుపత్రిలో తిరిగి పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను కలిసి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆయన వైద్యాధికారులను అభినందించారు. సుమారు లక్ష 40వేల మంది ఓపి సేవలను ఈ ఏడాదిలో అందుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట సూపరింటెండెంట్లు డాక్టర్ రేగులపాటి మహేష్ రావు, మురళీధర్ రావు, వైద్యాధికారులు సంతోష్ చారి, తిరుపతి, నిషాత్ సల్మా, సుభాషిని, వైద్య సిబ్బంది ఉన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న యాసంగి ధాన్యం కొనుగోలు

**- కొనుగోలు ప్రక్రియ ప్రతినిత్యం పర్యవేక్షణ - అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2023-24 సీజన్ యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జోరుగా కొనసాగుతున్నదని, నిర్దేశిత లక్ష్యంలో ఇప్పటి వరకు దాదాపు 92శాతం మేర ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలతో ప్రతి నిత్యం పర్యవేక్షిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను గతం కంటే వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే గత ఏడాది కంటే ఎక్కువ వడ్లను కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో నిర్దేశిత 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో ఇప్పటి వరకు 2లక్షల 7వేల 826 మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 38వేల 720 మంది రైతుల వద్ద నుంచి 605 కోట్ల 20లక్షలకు పైగా విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 35వేల 653 మంది రైతులకు 499 కోట్ల 58లక్షలకుపైగా ధాన్యం డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలలో జమా చేయడం జరిగిందని, ధాన్యం అమ్మిన మూడు రోజులలోనే ఖచ్చితంగా రైతులకు బ్యాంక్ ఖాతాలలో డబ్బులు జమా చేస్తున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటూ వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టి సకాలంలో చెల్లింపులు జరుపుతున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**- తెలంగాణ వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్**
**- ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ**

**కోరుట్ల, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని తెలంగాణ వైద్య, విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆస ్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలన్నారు. ఆస ్పత్రిలో ల్యాబ్, మెడికల్‌లో అన్ని రకాల మందులు, పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. డాక్టర్లు సుదర్శనదేవి, సునీతారాణి, సాజిద్, వినోద్, అమరేశ్వర్, విజయలక్ష్మీ, నిలోఫర్, లావణ్య, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

